సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 31 జనవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 97
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుళ పంచమి ఉ.8.20, హస్త రా.10.13 వర్జ్యం ఉ.6.49
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.03 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు


## బడ్జెట్ సమావేశాల్లో ప్రతి అంశంపై
# చర్చకు సిద్ధం

- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం!
- హాజరైన విపక్షనేతలు, మంత్రులు
- భారత్ జోడో న్యాయయాత్రపై దాడుల మీద కాంగ్రెస్ నిలదీత
- సీబీఐ, ఈడీలను ప్రభుత్వం దుర్వినియోగంపై మండిపాటు
- నేటి నుంచి ఫిబ్రవరి 9 వరకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



వివరాలు-6లో

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్లు



- మార్కెట్లకు అమ్మకాల ఒత్తిడి
- 801 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 215 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

వివరాలు-5లో

## నితీశ్ అవసరం
# మాకు లేదు



- బిహార్ సిఎం యూటర్న్‌పై రాహుల్ రియాక్షన్
- కులగణనపై ఒత్తిడి వల్లే మరోసారి భాజపాతో పొత్తు అంటూ విమర్శలు

వివరాలు-6లో

## ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో
# షర్మిల ధర్నా



- ఫిబ్రవరి 2న హాజరుకానున్న రాహుల్ - కాంగ్రెస్ అగ్రనేతలు
- ప్రత్యేక హోదా అంశం ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం
- ఏకంగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేసేందుకు షర్మిల నిర్ణయం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా ప్రకటన

వివరాలు-6లో

## యుద్ధ ప్రాతిపదికన
# తాగునీటి ప్రణాళిక

- గ్రామాల్లో నిర్వహణ పంచాయతీలకే
- తాగునీరు అందని గ్రామాలను గుర్తించేందుకు సర్వే
- తాగునీటికి నియోజకవర్గానికో రూ.కోటి ప్రత్యేక నిధులు
- కృష్ణా గోదావరితో పాటు కొత్త ప్రాజెక్టుల వినియోగం
- రోడ్లు లేని 422 గ్రామాలు, 3177 ఆవాసాలకు తారు రోడ్లు
- స్వయం సహాయక సంఘాలకు చేయూతగా కొత్త కార్యక్రమాలు
- పంచాయతీరాజ్ సమీక్షలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి



3లో

*రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.*

## ఫిబ్రవరి 5 నుంచి
# ఏపీ బడ్జెట్ సమావేశాలు

- మూడు నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- ప్రస్తుతం ప్రవేశ పెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమే

## ఇంధన రంగానికి
# రూ.22,302 కోట్లు

- ప్రత్యక్షంగా 5,300 మందికి ఉద్యోగాలు
- పలు ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన భేటీ



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



హమ్మయ్య! చివరి కోరిక మోదీ తీర్చేశారుగా

## ఫిబ్రవరిలో
# సీట్ల సర్దుబాటు

- జనసేనతో పొత్తు.. సీట్ల సర్దుబాటుపై దృష్టి సారించిన చంద్రబాబు!
- ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్న పవన్, చంద్రబాబు
- ఇటీవల పవన్ సీట్ల ప్రకటనతో గందరగోళం
- ఉమ్మడి ప్రచారానికి సిద్ధం



2లో

*ఎన్నికల సన్నద్ధతను మరింత వేగవంతం చేసేందుకు టీడీపీ-జనసేన పార్టీల అధినేతలు సిద్ధమయ్యారు. పొత్తు నేపథ్యంలో ఫిబ్రవరిలో సీట్ల సర్దుబాటుపై ఇరుపార్టీలు ఉమ్మడి ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.*

## వీల్ చైర్‌లో కెసిఆర్
# ప్రచారం



3లో

- పార్లమెంట్ ఎన్నికలకు రెడీ అవుతున్న గులాబీ బాస్
- ఫిబ్రవరి ఒకటో తేదీన గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం
- ఇప్పటికే సమీక్షలు చేస్తున్న కేటీఆర్

# కుల గణన భేష్

- రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- బీసీ డిక్లరేషన్ సముచితం
- కాంగ్రెస్ పాలన జనాభీష్టమే
- కుల గణనతో బహుముఖ ప్రయోజనాలు
- బడ్జెట్ సమావేశాల్లో బిల్లు సన్నాహాల పట్ల హర్షం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం ఆర్ కృష్ణయ్య



3లో

# ఫిబ్రవరి 5 నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు




- మూడు నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- ప్రస్తుతం ప్రవేశ పెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమే

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూడు నుంచి ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను మాత్రమే ప్రవేశ పెట్టనున్నారు. ఎన్నికలు పూర్తయ్యాక కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను ఎన్నికలు జరిగే సంవత్సరంలో ప్రవేశపెడతారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ ఖర్చుల కోసం అవసరమైన నిధులను కాన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి తీసుకుంటారు. దీనికి ఆమోదం తెలపడం కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సెషన్స్ నిర్వహిస్తారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది. టీడీపీ, జనసేనలు పొత్తులో బరిలోకి దిగబోతున్నాయి. వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు సింగిల్ గా పోటీ చేయబోతున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు ప్రచార రంగంలోకి దూకాయి.

# ఇంధన రంగంలో రూ.22,302 కోట్ల పెట్టుబడులు

- ప్రత్యక్షంగా 5,300 మందికి ఉద్యోగాలు
- పలు ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన భేటీ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో విస్తారంగా పెట్టుబడులే లక్ష్యంగా పలు ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో పలు ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. తద్వారా ఇంధన రంగంలో రూ.22,302 కోట్ల పెట్టుబడులు.. ప్రత్యక్షంగా 5,300 మందికి ఉద్యోగాలు దక్కన్నాయి. దాదాపు రూ. 12,065 కోట్ల పెట్టుబడితో 3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్. ఇందులో భాగంగా.. వైయస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు, సత్యసాయి జిల్లా ముదిగుబ్బవద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగానపల్లె, రాప్తాడుల్లో 1050 మెగావాట్లు, అనంతవురం జిల్లాలో డి.హీరేహాళ్, బొమ్మనహాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేయనుంది. ఈ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి. నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలిమండలం జలదుర్గం వద్ద రెండు విండ్‌పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్న జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్. సుమారు 171.60 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్ల పెట్టుబడి పెడుతూ ప్రత్యక్షంగా 200 మందికి ఉద్యోగాల కల్పన చేపట్టనుంది. శ్రీ సత్యసాయి జిల్లా తలువుల మండలం వులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్న ఆగ్వాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్. రూ.4వేల కోట్లు ఖర్చు చేయనున్న కంపెనీ. ప్రత్యక్షంగా 1000 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇక కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్న ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్. రూ.1350 కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతవురం ఉమ్మడి జిల్లాలో 600 మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది రెన్యూ విక్రం శక్తి ప్రైవేట్ లిమిటెడ్. ఇందుకోసం రూ.3,600 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా 600 మంది ఉద్యోగాలు దక్కున్నాయి. ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన క్యాంపు కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) బ్రాఎందం సమావేశంలో ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృాఎద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, ఆర్థిక, ప్రణాళిక, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, విద్యుత్, అటవీ, పర్యావరణ, భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, పరిశ్రమలు, ఐటీ, పెట్టుబడులశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, గృాఎహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, పర్యాటకశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, జీఏడీ స్పెషల్ సీఎస్ కె ప్రవీణ్ కుమార్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, పరిశ్రమలు, వాణిజ్యశాఖ ముఖ్యకార్యదర్శి (హేండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్) కె సునీత, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, పరిశ్రమలశాఖ కమిషనర్ సీహెచ్ రాజేశ్వర్ రెడ్డి, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జాతిపిత మహాత్మాగాంధీకి ఏపీ సీఎం జగన్ నివాళులు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రామరాజ్య స్థాపనకు కృషి చేయడమే జాతిపితకు మనమిచ్చే నివాళి



గుంటూరు : నేడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సోషల్ మీడియాలో స్పందించారు. మంచికి మద్దతు పలుకుతూ, రామరాజ్య స్థాపనకు మన వంతు కృాఎషి చేయడమే జాతిపితకు మనమిచ్చే అసలైన, ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్న సందర్భంగా... దేశం కోసం మహోన్నత త్యాగాలు చేసిన దేశభక్తులను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. బ్రిటీష్ వారిని పారదోలేందుకు నాడు జాతిపిత అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలకాలి అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఇన్‌ఛార్జిల మార్పుపై జగన్ కసరత్తు

## కీలక నేతలకు పిలుపు


గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జిల మార్పుపై సీఎం జగన్ మోహన్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. సీఎంవో నుంచి పలువురు సిటింగ్ ఎమ్మెల్యేలు, కీలక నేతలకు పిలువు వచ్చింది. తాడేపల్లి చేరుకున్న వైకాపా నేతలతో జగన్ చర్చిస్తున్నారు. మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, ఉష శ్రీచరణ్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీశ్ (ముమ్మిడివరం), పిన్నెల్లి రామకృాఎష్ణారెడ్డి (మాచర్ల), బుర్రా మధుసూదన్ (కనిగిరి), ధనలక్ష్మి (రంపచోడవరం), ఎమ్మెల్సీ అనంతబాబు తదితరులు వచ్చారు. నేతలతో వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృాఎష్ణారెడ్డి, సీఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి చర్చలు జరువుతున్నారు. ఇప్పటికే నాలుగు జాబితాలను వైసీపీ విడుదల చేయగా త్వరలో ఐదో లిస్ట్‌ను వెల్లడించే అవకాశముంది.

**రసవత్తరంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ రాజకీయం**

మరోవైపు ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ రాజకీయం రసవత్తరంగా మారినట్లు తెలుస్తోంది. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఆ జిల్లా బాధ్యతలు అప్పగించే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఒంగోలు సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డికి ఆ స్థానాన్ని సీఎం జగన్ తిరస్కరించినట్లు తెలిసింది. ఆయన్ను గిద్దలూరు నుంచి పోటీ చేయాలని సూచించినట్లు సమాచారం. తన కుమారుడు ప్రణీత్‌రెడ్డికి ఒంగోలు ఎంపీ సీటును ఇవ్వాలని బాలినేని కోరుతున్నట్లు గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఆ సీటు ప్రణీత్‌కు ఇచ్చేదిలేదని బాలినేనికి జగన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.



## పల్నాడు ప్రాంతంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలోని పల్నాడు ప్రాంతంలో ఆటవిక రాజ్యం నడుస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలో కొందరు పోలీసులు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృాఎష్ణారెడ్డి ప్రైవేటు సైన్యంలా వ్యవహరిస్తూ బలహీనవర్గాలపై మారణహోమం సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. వెల్దుర్తిలో టీడీపీ సానుభూతిపరులైన మత్స్యకారులను వైసీపీలో చేరాలని ఎస్ఐ శ్రీహరి ఒత్తిడి చేశారని, లేదంటే రూ. 2 లక్షల కప్పం కట్టాలని వేధించడంతో దుర్గారావు అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలకు తొత్తుగా మారి దుర్గారావుపై తప్పుడు కేసు బనాయించి, ఆత్మహత్యకు పురిగొల్పడం యావత్ పోలీసు శాఖకే మాయని మచ్చని దుయ్యబట్టారు. దేశంలో ఇలాంటి విపరీత పోకడలు మరెక్కడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సోదరుడి మరణానికి కారకుడైన ఎస్ఐ శ్రీహరి లాంటి పోలీసులు మరికొద్దిరోజుల్లో రాబోయే ప్రజాప్రభుత్వంలో కఠినచర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

# ఫిబ్రవరిలో సీట్ల సర్దుబాటు ప్రకటన ?



- జనసేనతో పొత్తు.. సీట్ల సర్దుబాటుపై దృష్టి సారించిన చంద్రబాబు!
- ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్న పవన్, చంద్రబాబు
- ఇటీవల పవన్ సీట్ల ప్రకటనతో గందరగోళం
- ఇప్పటికే సీట్ల సర్దబాటుపై ఓ అంచనా
- ఉమ్మడి ప్రచారానికి సిద్ధం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల సన్నద్ధతను మరింత వేగవంతం చేసేందుకు టీడీపీ- జనసేన పార్టీల అధినేతలు సిద్ధమయ్యారు. పొత్తు నేపథ్యంలో ఫిబ్రవరిలో సీట్ల సర్దుబాటుపై ఇరుపార్టీలు ఉమ్మడి ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే పలుమార్లు చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశమై చర్చించారు. అతి త్వరలోనే వారిద్దరూ మరోసారి భేటీ కానున్నట్లు సమాచారం. రానున్న 2–3 రోజులు సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఖరారు మీదే చంద్రబాబు ప్రధానంగా దృాఎష్టి సారించనున్నట్లు తెలిసింది. సీట్ల సర్దుబాటు కసరత్తు కోసం రా.. కదలి రా సభలకు ఆయన తాత్కాలిక విరామం ప్రకటించారు. ఇప్పటికే 17 పార్లమెంట్ స్థానాల్లో ఈ సభలు పూర్తి కాగా వచ్చే నెల 4 నుంచి మిగిలిన చోట్ల నిర్వహించనున్నారు. సీట్ల సర్దుబాటుతో పాటు ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపైనా చంద్రబాబు, పవన్ తుది కసరత్తు చేయనున్నారు.

ఏపీలో టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు త్వరలో ఫైనల్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే రెండు పార్టీల మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. చంద్రబాబు, పవన్ కూడా రెండు సార్లు సమావేశం అయ్యారు. ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేయాలి. ఏ ఏ సీట్లలో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ప్రాథమికంగా వారు ఓ అవగాహనకు వచ్చినట్లగా తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున మొదటి వారంలో సీట్ల సర్దుబాటు ప్రకటన చేస్తే తర్వాత అసంతృాఎప్తుల్ని బుజ్జగించవచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల సమయానికి కూటమి స్మూత్ గా పోలింగ్ కు వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలని అనుకుంటున్నారు.

పవన్ కల్యాణ్ ఇటీవల రెండు సీట్లు తమ పార్టీ తరవునపోటీ చేస్తున్నామని ప్రకటించారు. అందులో ఒకటి రాజోలు, రెండోది రాజా నగరం. అంతకు ముందు చంద్రబాబునాయుడు ప్రచార సభల్లో మండపేట, అరకులనుంచి అభ్యర్థుల్ని ప్రకటించారు. ఇది జనసేన పార్టీలో భిన్నాభిప్రాయాలకు కారణం అయింది. పొత్తులో ఉండి ఇలా ఏకపక్షంగా సీట్లు కేటాయించుకుని అభ్యర్థుల్ని ప్రకటించుకోవడం ఏమిటని పార్టీ క్యాడర్ అసంతృాఎప్తి వ్యక్తం చేయడంతో పవన్ సర్ది చెప్పారు. తాను కూడా రెండు సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటించారు. తర్వాత నాగేంద్ర బాబు చర్య, ప్రతి చర్య అంటూ పోస్టింగ్ పెట్టడం కూడా వివాదాస్పదమయింది. చివరికి అవి పెరగకుండా చూసుకోవాలని రెండు పార్టీల నేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది.

నిజానికి టీడీపీ, జనసేన ఎవరెవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చాయని.. అంతర్గతంగా ఏ ఏ సీట్లు అన్నది కూడా ఖరారు చేసుకున్నారని అంటున్నారు. అభ్యర్థుల అంశంపైనా ఓ అంచనాకు వచ్చారని చెబుతున్నారు. అయితే బీజేపీతో జనసేన పార్టీ చర్చలు జరువుతోంది. తాము, జనసేన పార్టీ పొత్తులో ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో అధికారికంగా పొత్తుల ప్రకటన చేయడంలో ఆలస్యం అవుతుంది. పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని.. ప్రచారం జరుగుతోంది. వెళ్లినా వెళ్లకపోయినా.. ఫిబ్రవరి మొదటి వారంలో పొత్తుల ప్రకటన, సీట్ల సర్దుబాటు అంశాలపై రెండు పార్టీలు ఓ ప్రకటనచేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు, పవన్ మరోసారి సీట్ల అంశంపై చర్చించేందుకు భేటీ కానున్నారు.

రెండు పార్టీల అధినేతలు ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే నెల 4 నుంచి మిగిలిపోయిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా కదలిరా సభలు పెట్టనున్నారు. ఫిబ్రవరి 4న అనకాపల్లి నుంచి పవన్ కల్యాణ్ పర్యటనలు ప్రారంభించే అవకాశం ఉంది. ఉమ్మడిగా రాష్ట్ర స్థాయి సభల్ని నిర్వహించాలని పవన్, చంద్రబాబు భావిస్తున్నారు. వీటిపైన ఫిబ్రవరి మొదటి వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## బాపట్ల జిల్లాలో భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర



బాపట్ల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర మంగళ వారం బాపట్ల జిల్లాలో కొనసాగింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో మనోవేదనకు గురై మృాఎతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. తొలుత కొల్లూరు మండలం చిలుమూరులో రామ లింగేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టిప్రోలు మీదుగా చెరుకుపల్లి మండలం చేరుకుని వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందించారు. పర్యటనలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని నేటి గాంధీ రిలే నిరాహారదీక్ష

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో మద్యనిషేధాన్ని అమలుచేయాలని, తద్వారా ఆడుపడుచులకు తగిన రక్షణ కల్పించాలని గాంధిదేశం ట్రస్ట్ వ్యవస్థాపకులు,(నేటి గాంధీ) ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ అన్నారు. మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన (దుర్దినం) జనవరి 30 వతేదీన ఆయనకు నివాళులు అర్పిస్తూ ప్రతినెలా 30వ తేదీన తన కళ్ళకు గంతలు కట్టుకొని ఆ మహనీయునికి నాగరాజన్ నివాళులు అర్పించడం జరుగుతోంది. ఈ సందర్భంగా మంగళవారం భవానిపురం ఊర్మిళనగర్ లోని గాంధీదేశం ట్రస్టు కార్యాలయంలో గాంధీ నాగరాజన్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆడపడుచులు మంగళ సూత్రాలను తెంచేస్తున్న మద్యం మహమ్మారిని వెంటనే నిషేధించాలని డిమాండ్ చేసారు. మహిళలకు రక్షణలేని స్వాతంత్ర్యం స్వాతంత్ర్యమే కాదని అన్నారు.

# సీఎం జగన్‌మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి

- ఏమిచ్చి రుణం తీర్చుకోగలరు
- ఓటు వేసి రుణం తీర్చుకోండి
- మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్
- ఉర్లాంలో అట్టహాసంగా 4 విడత వైయస్సార్ ఆసరా సంబరాలు

నరసన్నపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆసరా, చేయూత..ఇళ్ల పట్టాలు..దిశ చట్టం.. మహిళా రిజర్వేషన్ వంటి ఎన్నో కార్యక్రమాల్లో మహిళలను భాగస్వామ్యం చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతిగా నిలిచారని, మహిళా లోకం ఏమిచ్చినా ఆయన రుణం తీర్చుకోలేనిదని, విలువైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి ఆయన రుణం తీర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృాఎష్ణదాస్ కోరారు. మంగళవారం నరసన్నపేట మండలం ఉర్లాం లో జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పాలనా కాలంలో మహిళలును మోసం చేసిన ఘనత ఆయనదైతే మహిళలకు అన్నింటా పెద్దపీట వేయడం ఘనత జగన్మోహన్ రెడ్డిదని ఆయన పేర్కొన్నారు. మహిళలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని మహిళలు అందరూ అండగా నిలబడి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృాఎష్ణ చైతన్య మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో మేలుచేస్తేనే ఓటు వేయండి అని చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మాయమాటలు చెప్పి మహిళలను మోసం చేసిన చంద్రబాబు నాయుడుకు విలువైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి అన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా 4 విడత చెక్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, తొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపూర్ హైమావతి అప్పన్న, వైఎస్ ఎంపీపీ పాగోటి రాజారావు, చింతల వెంకటరమణ, జెసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు లుకలావు రవి, ఉపాధ్యక్షులు బగ్గు రమణయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు



పాగోటి గోవిందరావు, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, ఎంపీటీసీ పోలాకి రమణయ్య, సతివాడ రామానాయుడు, మండల సమాఖ్య అధ్యక్షురాలు చింతు శ్రీదేవి, ఎపిఎంలు, సిసిలు, సిఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ ఆసరా లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేశారు. అలాగే జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడంలో ఊగిసలాడుతుంది

### మాజీ ఎమ్మెల్యే ఎం. రఘునందన్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చాలా విషయాల్లో సరైన నిర్ణయం తీసుకోలేక ఊగిసలాడుతోంది. చాలా తప్పిదాలు ప్రభుత్వం ముందు సాక్షాత్కరిస్తున్నట్లు కనిపిస్తున్నా చర్యలు తీసుకోవడానికి అడుగులు తడబడుతూనే ఉన్నాయనీ విమర్శించారు. గత ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన సోమేష్ కుమార్ భార్య పేరుమీద 25 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చినా.. ఎందుకు కేస్ ఫైల్ చెయ్యడంలేదు? గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, ప్రత్యేక సలహాదారులుగా పనిచేసి రిటైర్డ్ అయిన వ్యక్తి.. సర్వీస్ లో లబ్ధిపొందారని, తమ కుటుంబ సభ్యుల పేరుతో ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు కనిపిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదనీ ప్రశ్నించారు. ధరణి పేరుతో అక్రమాస్తులు సంపాదించుకున్నట్లు ఆరోపణలు వస్తుంటే విచారణ ఎందుకు చేపట్టడం లేదు? ధరణి స్థానంలో భూమాతను తీసుకొచ్చి పేద రైతులకు అండగా ఉంటామని, తప్పుచేసిన వారిని శిక్షిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమ్మిన భూములు, కేటాయించిన భూములు, ధరణిలో గాయబ్ చేసిన భూములు, రిటైర్డ్ ఐఏఎస్ లు, ప్రస్తుత ప్రభుత్వంలోని ఐఏఎస్ లకు అప్పనంగా కట్టబెట్టినవి ఎంతనేదానిపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలి. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు.

ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సునీత రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు లింగం తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన తాగునీటి ప్రణాళిక

● గ్రామాల్లో నిర్వహణ పంచాయతీలకే ● తాగునీరు అందని గ్రామాలను గుర్తించేందుకు సర్వే ● తాగునీటికి నియోజకవర్గానికో రూ.కోటి ప్రత్యేక నిధులు ● కృష్ణా గోదావరితో పాటు కొత్త ప్రాజెక్టుల వినియోగం ● రోడ్లు లేని 422 గ్రామాలు, 3177 ఆవాసాలకు తారు రోడ్లు ● స్వయం సహాయక సంఘాలకు చేయూతగా కొత్త కార్యక్రమాలు ● పంచాయతీరాజ్ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక్ సాగర్ లాంటి కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లన్నింటినీ తాగునీటికి వాడుకోవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్రెడ్డి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని అన్నారు. అందుకు అవసరమైన విధి విధానాలు రూపొందించాలని సూచించారు.

గ్రామాల వరకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే బాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే విడిగా సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. ఇప్పటివరకు మిషన్ భగీరథలో చేపట్టిన ఇంట్రా విలేజ్ వర్క్స్, ఇంటింటికీ నల్లా నీటిని సరఫరా చేసే నిర్వహణ ఎవరూ పట్టించుకోవటం లేదని ముఖ్యమంత్రి అన్నారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ అంశం ఎవరి పరిధిలో లేదని అధికారులు వివరణ ఇచ్చారు. జవాబుదారీతనం లేకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోతుందని సీఎం అన్నారు.వందకు వంద శాతం తెలంగాణలో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చినట్లు గత ప్రభుత్వం చెప్పుకోవటంతో నష్టమే తప్ప లాభం లేకుండా పోయిందని ముఖ్యమంత్రి అన్నారు. దీంతో కేంద్రం నుంచి తెచ్చుకు నేందుకు వీలున్న జల జీవన్ మిషన్ నిధులు రాకుండా పోయాయని అన్నారు. అందుకే వాస్తవాలను దాచిపెట్టి గొప్పలకు పోవాల్సిన అవసరం లేదని అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో చాలాచోట్ల తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తండాలు, గూడెలు, అటవీ గ్రామాలకు నీళ్లు అందటం లేదని అన్నారు.

ఎన్నికలప్పుడు తాను ఖానాపూర్కు వెళితే తాగునీటికి ఇబ్బంది పడుతున్నట్లు చాలా గ్రామాల ప్రజలు తన దృష్టికి తెచ్చిన విషయం గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలకు, ఎన్ని హాబిటేషన్లకు తాగునీరు అందటం లేదో సమగ్రంగా సర్వే చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుందని, అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. సంబంధిత ఇంజనీర్లు అన్ని గ్రామాలకు వెళ్లి నిజ నిర్ధారణ బృందం చేసినట్లుగానే పక్కాగా తాగునీరు అందని హాబిటేషన్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. జలజీవన్ మిషన్ నిధులు రాబట్టుకునేలా కొత్త ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపించాలని అన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 కోట్లలో ఒక కోటి రూపాయలను తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటిని ప్రజల తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యంగా అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లు, గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థిని విద్యార్థులు, పోలీసులకు అందించే యూనిఫామ్లు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే తగిన శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

రాష్ట్రంలో ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, హాబిటేషన్లకు రోడ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 422 గ్రామ పంచాయతీలు, 3177 ఆవాసాలకు ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేదని అధికారులు సీఎం నివేదించారు. వీటన్నింటికీ తారు రోడ్లు వేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ఉపాధి హామీ నిధులను లింక్ చేసి వీటిని పూర్తి చేయాలని చెప్పారు. ఈ బడ్జెట్లోనే అందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సీఎంతో పాటు ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మహనీయులకు ఇచ్చే గౌరవమే నిజమైన నివాళి : మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే మనం వారికిచ్చే అసలైన నివాళి అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అమరవీరుల దినోత్సవం (మహాత్మాగాంధీ వర్ధంతి–జనవరి 30) సందర్భంగా దేశం కోసం పోరాడుతూ అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను మంత్రి స్మరించుకున్నారు. మహాత్మాగాంధీ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో దేశభక్తులు భరతజాతి విముక్తికై తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి, చరిత్రలో అజరామరమైన స్థానాన్ని పొందారని అన్నారు. దేశం పై ప్రేమతో అసమానమైన పోరాట తీరును ప్రదర్శించిన మరెందరో వీరుల తెగువ, పోరాట పటిమ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎందరో అమరుల త్యాగాలతో మహోన్నత దేశంగా రూపుదిద్దుకున్న భారతదేశాన్ని విచ్ఛిన్నకర శక్తుల నుంచి కాపాడేందుకు దేశ ప్రజలు, యువత పిడికిళ్లు బిగించాలని, అప్పుడే అమరవీరుల త్యాగాలకు సార్థకత చేకూరుతుందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలు, ఆదర్శాలు, సిద్ధాంతాలే ప్రేరణగా దేశ పురోగమనానికి ప్రజలంతా ఏకమై ఉక్కు సంకల్పంతో ముందుకు సాగినప్పుడే మహోజ్వల భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.

## తెలంగాణ మంత్రి వర్గంలో బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవితో సహా 5 మంత్రి పదవులు ఇవ్వాలి

● సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మంత్రివర్గ విస్తీర్ణంలో ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు ఐదు మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఈ మేరకు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాహుల్ బీసీలకు అనేక వాగ్దానాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేశాయి. ముఖ్యమంత్రి ఈ వాగ్దానాలు అమలు చేస్తారనే ఆశాభావాన్ని కృష్ణయ్య వ్యక్తం చేశారు. గత మంత్రి వర్గ నిర్మాణంలో బీసీల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. వచ్చే విస్తీర్ణంలో బీసీలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు. అదేవిధంగా త్వరలో భర్తీ చేయబోయే కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలలో ఇతర నామినేటెడ్ పోస్టులలో బీసీలకు జనాభా ప్రకారం 50 శాతం పదవులు ఇవ్వాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో సమర్థులైన బీసీ నాయకులున్నారు.

వారి ప్రతిభ సేవలు గుర్తించి ఇవ్వాలని కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇచ్చారు. గత ప్రభుత్వ బిఆర్ఎస్ హయంలో బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరిగింది. బి.సి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వలేదు. పంచాయితీ రాజ్ సంస్థలలో రిజర్వేషన్లు 34 శాతం నుంచి 20 శాతంకు తగ్గించాలి. ప్రేవేటు యునివర్సిటిలలో బిసి/ఎస్సి/ఎస్టి రిజర్వేషన్లు ఎత్తివేశారు.. ఫీజు రియంబర్స్ మెంట్ కు బడ్జెటు ఇవ్వలేదు ఇలా బి.సి.లకు పెద్ద యెత్తున అన్యాయం జరిగిందనే కోపంతో బిఆర్ఎస్ పార్టీపై కోపంతో పెద్ద యెత్తున ఉద్యమాలు చేశాం ఎన్నికలలో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చారు. గతంలో బీసీలకు జరిగిన అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ చెయ్యద్దని హితవు చెప్పారు. రాహుల్ గాంధీ బి.సి.లకు చేసిన వాగ్దానాలు, ఉదయపూర్ డిక్లరేషన్లు అమలు చేయాలని కోరారు. ఇటీవల నలుగురు ప్రభుత్వ సలహాదారులలో ఒక్కరూ కూడా బి.సి.లు లేరు. బి.సి సంక్షేమ శాఖలో కమిషనర్ లేక కుంటు పడుతుంధన్నారు. వచ్చే బడ్జెట్ లో బీసీలకు 20వేల కోట్ల కేటాయించాలని, ఇంజనీరింగ్ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని, బీసీ బందు పథకం ప్రవేశపెట్టి ప్రతి బీసీ కుటుంబానికి 20 లక్షల మంజూరు చేయాలని కోరారు. మంత్రి వర్గంలో 50 శాతం కోటా ఇవ్వని కోరారు.

# రాడార్ ఏర్పాటుపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది

● రాడార్ ఏర్పాటు చేస్తే గర్వించాల్సింది పోయి బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది ● రాడార్ స్టేషన్ ఏర్పాటు విషయంలో బీఆర్ఎస్ దొంగ.. దొంగ.. అన్నట్లుంది ● రాడార్ స్టేషన్ ఏర్పాటు దేశభద్రతకు అవసరం ● బీఆర్ఎస్కు రాజకీయ అవసరాలు ముఖ్యం ● అటవీ, పర్యావరణం, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



వికారాబాద్ జిల్లా, బ్యూరో ప్రతినిధి: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2017లోనే వికారాబాద్ లో రాడార్ సెంటర్ నిర్మాణానికి జీవో నెం. 44 ద్వారా తుది అనుమతులు మంజూరు అయ్యాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా తేల్చి చెప్పారు. రాడార్ సెంటర్ ఏర్పాటుతో పర్యావరణానికి, ప్రజలకు ఎలాంటి హాని కలగదని పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే కాంగ్రెస్ ప్రభుత్వం చివరి అనుమతులను మంజూరు చేసిందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో విఎల్ఎఫ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన నిజానిజాలను వెల్లడించేందుకు మంత్రి సురేఖ తెలంగాణ సెక్రటేరియట్ లోని మీడియా సెంటర్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాడార్ సెంటర్ నిర్మాణం పై జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని మంత్రి తిప్పికొట్టారు. రాడార్ సెంటర్ కోసం 2010 లోనే భారిత నావికాదళం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేపట్టిందని, 14 ఏండ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. 2014 ఆగష్టులో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భూముల బదలాయింపు సంబంధించి డిమాండ్ నోట్ ను నేవీకి పంపించారని, 2017 ఫిబ్రవరిలో పెరిగిన వేజెస్ కు అనుగుణంగా పెంచినటంతో పాటు ప్లాంటేషన్ కు సంబంధించి స్థల మార్పును సూచిస్తూ నేవీకి మరోసారి ఉత్తరం రాశారని మంత్రి తెలిపారు. ధరల పెంపు, స్థల మార్పు జరిగాయని మంత్రి మీడియాకు వివరించారు. అనేక సంప్రదింపుల అనంతరం 2017 డిసెంబర్ 19న జీవో నెంబర్ 44 ద్వారా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అటవీ భూములను నేవీకి బదిలీ చేసిందని మంత్ర స్పష్టం చేశారు. తెలంగాణలో రాడార్ సెంటర్ ఏర్పాటుతో దేశభద్రతలో తెలంగాణ రాష్ట్రానికి పాత్ర ఉందని మనం గర్వించాలి గానీ వీధి పోరాటం చేస్తాం, రాజకీయం చేస్తామంటే బిఆర్ఎస్ పార్టీ విజ్ఞతకే వదిలివేస్తున్నాని అన్నారు. రాడార్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కేంద్రం, నాటి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఆర్థిక లావాదేవీల అనంతరం ప్రక్రియ చివరి దశలో ఉండగా బైసన్ పోలో గ్రౌండ్ ను తెలంగాణ రాష్ట్రానికి ఇస్తేనే చివరి అనుమతులు ఇస్తామని కేసీఆర్ పేచీ పెట్టారని అన్నారు. బైసన్ పోలో గ్రౌండ్ లో కొత్త సెక్రటేరియట్ కడితేనే తన కొడుకికి ముఖ్యమంత్రి యోగం ఉందనే నమ్మకాలతో చివరి దశలో కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి పెట్టిన షరతులతో రాడార్ సెంటర్ ఏర్పాటు బ్రేకులు పడ్డాయని, అందుకు కేంద్రం సమ్మతిస్తే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం తుది అనుమతులు అప్పుడే ఇచ్చి ఉండేదని మంత్రి తేల్చి చెప్పారు.

ఇది దేశ భద్రతకు సంబంధించిన వ్యవహారమని, ఎవరి ప్రయోజనాలకు సంబంధించింది కాదని మంత్రి స్పష్టం చేశారు. దేశంలోనే మొదటి సారిగా తమిళనాడులోని తిరునెల్వేలిలో ఏర్పాటైన రాడార్ స్టేషన్ 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నదని, ఈ స్టేషన్ తో చుట్టు పక్కల ప్రాంతం అభివృద్ధి చెందిందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే మీడియా మిత్రులను అక్కడికి తీసుకెళ్ళి చూపిస్తామని అన్నారు. తిరునల్వేలి తర్వా తర్వాత రెండో రాడార్ స్టేషన్ కేంద్రంగా వికారాబాద్ నిలువనుందని తెలిపారు. ఇది మనకు గర్వాకారణమని తెలిపారు. రాడార్ స్టేషన్ ఏర్పాటు వ్యవహారంలో దొంగే దొంగా... దొంగ... అని అరిచినట్టుగా బిఆర్ఎస్ పార్టీ వ్యవహార శైలి ఉందని మంత్రి అన్నారు. నాటి బిఆర్ఎస్ సర్కార్ ప్రభుత్వ భూములను పర్సెంటీజీల కోసం ఇష్టానుసారంగా ఇతరులకు లీజులకు ఇచ్చి తెలంగాణను దోచుకున్నదని అన్నారు. ప్రజలను మభ్య పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఇప్పుడు నీతి సూత్రాలు చెవుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల కోసం ఒక మంచి పని చేసిన పాపాన పోలేదని విమర్శించారు. దేశ భద్రతకు సంబంధించిన రాడార్ సెంటర్ నిర్మాణానికి నాడు అనుమతులు ఇచ్చిన బిఆర్ఎస్ నేడు రాజకీయ ప్రయోజనాల కోసం మోకాలడ్డడం హాస్యాస్పందంగా ఉందని అన్నారు. రాడార్ సెంటర్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, ఇది దేశ ప్రయోజనాలకు సంబంధించిందని అన్నారు. కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రజలకు ఎలాంటి నష్టం జరగదు కాబట్టే పరిశీలన అనంతరం తుది జీవో విడుదల చేశామని మంత్రి స్పష్టం చేశారు. రాడార్ సెంటర్ ఏర్పాటు వల్ల జంతువులు, మనుషుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేదని మరోసారి స్పష్టం చేశారు. రేడియేషన్ తో క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయనే ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. రాడార్ ప్రాజెక్టు వల్ల ప్రకృతికి నష్టం జరగదని, గ్రామాలు ఖాళీ చేయాల్సిన అవసరం అసలే లేదని తేల్చిచెప్పారు. హైకోర్టు ఈ ప్రాజెక్టు పై నమోదైన పిటిషన్ పై స్టే ఎత్తివేసినందున ఈ ప్రాజెక్టు ఏర్పాటులో ఎలాంటి అవాంతరాలు లేవని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

### స్పెషలాఫీసర్ల పాలనకే
## ముఖ్యమంత్రి మొగ్గు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మరో రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల పదవీకాలం పూర్తి కావస్తున్నది. ఈ నేపథ్యంలో మరో ఏడాది పాటు పదవి కాలాన్ని పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించింది. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి అత్యున్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా పాల్గొన్నారు. పదవి కాలం పొడిగింపుకు సంబంధించిన అంశం చర్చకు వచ్చిన నేపథ్యంలో స్పెషల్ ఆఫీసర్ల నియామకానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు స్పెషలాఫీసర్ల నియామకంపై అంతర్గత కసరత్తు ముమ్మరంగా సాగుతున్నది. అంతేకాకుండా ఇప్పుడు ఉన్న సర్పంచ్ లు అంతా గత ప్రభుత్వ హయాంలో ఎన్నికైన వారు కావడంతో వారి పదవి కాలం పొడగింపునకు ముఖ్యమంత్రి విముఖతను ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## వీల్ చైర్‌లో కెసిఆర్ ప్రచారం

### పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వీల్ చైర్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్ణయించేందుకు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం ఇంటికి సంబంధించిన తుంటికి సంబంధించిన శాస్త్ర చికిత్స అనంతరం ఆయన పూర్తిగా కోలుకోలేదు ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి ఒకటో తేదీన గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాదం స్వీకారం చేయబోతున్నారు ఫిబ్రవరిలోనే పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి ఫలితంగానే ఇప్పటికే పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలను ఆ పార్టీ పూర్తి చేసుకున్నది ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్రియాశీలకంగా వ్యవహరించండి వ్యవహరించనున్నారు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసే అవకాశాలు ఉండడంతో పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీని సమయం చేస్తున్నారు అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఈసారి ప్రచారం చేయడానికి ఆరోగ్యం సహకరించే అవకాశాలు లేవు అందువల్లనే వీల్ చైర్ను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకోవాలని కేసీఆర్ సంఘం సంకల్పించినట్టు సంకల్పించినట్టు పార్టీ వర్గాల కథనం.

# విగ్రహంపై వెనక్కి తగ్గం

● తెలంగాణ బీసీ హక్కులే లక్ష్యం ● యునైటెడ్ పూలే ఫ్రంట్ యుపిఎఫ్ ఆవిర్భావం ● భారత జాగృతి సమన్వయంతో యునైటెడ్ పూలే ఫ్రంట్ ఉద్యమాలు ● బీసీ సంఘాలు, మేధావులు, ప్రజాసంఘాలతో సంయుక్త కార్యాచరణ ● ఫిబ్రవరి నెల రెండో వారంలో ఇందిరా పార్కు వద్ద మహాధర్నా ● యునైటెడ్ పూలే ఫ్రంట్ మహాధర్నాకు రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలకు, ప్రజాసంఘాలకు ఆహ్వానం ● భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన బీసీ సంఘాల నాయకులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ సాధన కోసం మేధావులు, బీసీ సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి భారత జాగృతి చేపట్టిన ఉద్యమాన్ని సంఘీభావంగా అన్ని బీసీ సంఘాల నాయకులు ఆ సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంగళవారం నాడు హైదరాబాద్ లో కలిసి అభినందించారు. ఇప్పటికే రూపొందించిన కార్యాచరణ పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ బీసీ హక్కుల కోసం ఫ్రంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దాంతో సుదీర్ఘ చర్చలు జరిపి బీసీ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ పూలే ఫ్రంట్ పేరిట ఉద్యమాలు చేపట్టాలని అందరు కలిసి నిర్ణయించారు. భారత జాగృతి సమన్వయంతో యునైటెడ్ పూలే ఫ్రంట్ పేరిట ఉద్యమాలు చేపడుతామని పేర్కొన్నారు. కార్యాచరణలో భాగంగా ఫిబ్రవరి రెండో వారంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపట్టాలని నిర్ణయించారు. దీనికి అన్ని బీసీ సంఘాలు, ప్రజా సంఘాలను ఆహ్వానిస్తామని ప్రకటించారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ సాధన కోసం ఫిబ్రవరి 5 నుంచి 10వ తేదీల మధ్య అన్ని జిల్లాలతో పాటు విశ్వవిద్యాలయాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వంపై క్షేత్రస్థాయి నుంచి ఒత్తిడి పెంచడానికిగానూ ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఫ్రంట్, జాగృతి ప్రతినిధులు వెళ్లి వినతి పత్రం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 11న పూలే జయంతిలోగా ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం రావాలని డిమాండ్ చేశారు. అనంతరకాలంలో కులగణన, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తదితర బీసీ డిమాండ్ల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని ఫ్రంట్ నాయకులు ప్రకటించింది. మంగళవారం నాడు హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో బీసీ నాయకులు వీ. ప్రకాశ్, గట్టు రామచందర్ రావు, పల్లె రవికుమార్ గౌడ్, జూలూరి గౌరిశంకర్, ఆంజనేయులు గౌడ్, గెల్లు శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజ్ గౌడ్, విప్లవ్ కుమార్, రాజారాం యాదవ్, సర్దార్ రవీందర్ సింగ్, దావ సురేశ్, మఠం బిక్షపతి, భారత జాగృతి నాయకులు రాజీవ్ సాగర్, నవీన్ ఆచారి, పద్మశాలి సంఘం నాయకుడు బొల్ల శివశంకర్ ఉన్నారు.

**తీర్మానాలకు విశేష స్పందన ;కవిత**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని భారత జాగృతి డిమాండ్ చేసిన మరునాడే సీఎం రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి బీసీల జనగణన, రిజర్వేషన్లపై చర్చించారని గుర్తు చేశారు. ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమోదించిన 9 తీర్మానాలకు విశేష స్పందన వస్తోందని, మంత్రులు తమపై విమర్శలు చేస్తున్నారంటే బీసీ ఎజెండాపై కదలిక వస్తున్నట్లు అర్థమని స్పష్టం చేశారు. తమ డిమాండ్లకు గానూ బీఆర్ఎస్ తో పాటు సీపీఐ, సీపీఐ ఎంఎల్ వంటి వామపక్ష పార్టీల నుంచి మద్దతు లభించిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే దాదావు 9 నెలల పాటు అలుపెరగకుండాఉద్యమించి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును సాధించుకున్నామని వివరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని సాధించిన భారత జాగృతి సంస్థ పూలే విగ్రహం కోసం కూడా పోరాటం చేసి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# కుల గణన భేష్

● రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ● బీసీ డిక్లరేషన్ సముచితం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం రాజ్యసభ సభ్యుడు ● మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :బీసీ కులగణన చేసేందుకు తెలంగాణ ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎం వెంట రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన చేపడుతామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. కుల గణనతో బీసీ కులాలు, ఉప కులాలన్నింటికీ ప్రభుత్వ పథకాల్లో సముచిత న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారం చేపట్టిన రోజు నుంచే తెలంగాణలో ప్రజాపాలనను అందిస్తున్నందుకు సీఎంకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణన బిల్లు పెట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

సంపాదకీయం
editpage@suryaa.com

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎనలేనిది.మూల స్తంభాలు పత్రికలే.ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళ ను కథిలిస్తూ వుంది.ఫోర్త్ ఎస్టేట్‌గా పత్రికా రంగాన్ని పిలుస్తారు.పత్రికలు లేని సమాజాన్ని ఊహించ లేము.జాతీ యొధ్యమ కాలం,స్వాతంత్ర్య పోరాటం కాలము,గ్రంధాలయ ఉద్యమం కాలం లో వీని పాత్ర వెలకట్ట లేనిది. దేశంలో నవంబర్ 16, 1966వ సంవత్సరంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థాపించారు. ప్రతిసంత్సరం ఈ రోజున నేషనల్ ప్రెస్ డే (జాతీయ పత్రికా దినోత్సవం) గా జరుపుకుంటారు.ఇంటర్నెట్ లో వార్తలు ఎప్పటికప్పుడు అందుతున్నాయి. ఇన్ని రకాలుగా వార్తలు అందుకునే అవకాశము ఏర్పడినా వార్తలను అందుకుంటున్నా నేటికీ ప్రజలు వార్తలకోసం చివరిగా నమ్మేది వార్తాపత్రికలను మాత్రమే . ఒక చేతితో వార్తా పత్రిక మరో చేతిలో టీ కప్పు ... అది ఒక రకమైన సామాజిక హెూదాకు చిహ్నము . ఇది ఒక భాషకు , ఒక ప్రాంతానికి పరిమితమైన విషయము కాదు . ప్రపంచవ్యాప్తం గా వార్తా పత్రికలకు ఏమాత్రము ఆదరణ తగ్గలేదని చెప్పవచ్చు.మన దేశ వార్తాపత్రిక వ్యవస్థకు పునాది 1780 సంవత్సరములో పడింది . ఆనాటికి పాలన బ్రిటిష వారి చేతిలోకి వెళ్ళింది . కలకత్తా నగరము రాజధానిగా పాలన సాగిస్తున్న కాలము . అటువంటి సమయములో తొలి వార్తాపత్రికగా " హికీస్ బెంగాల్ గెజిట్ " అనేది జనవరి 29.1780 న విడుదల అయింది. ఆ సంవత్సరములోనే కలకత్తాలో రైటర్స్ బిల్డింగ్ నిర్మాణము కూడా పుర్తయింది. బెంగాల్ గెజిట్ తొలి సంచిక విడుదల అయిన జనవరి 29ని వార్తాపత్రికా దినోత్సవంగా జరుపు కుంటున్నారు . ఆ పత్రికను ప్రచురించినది " జేమ్స్ అగస్టిన్ హిక్ " అందుకే అతని పేరు ... అది ప్రచురితమవుతున్న ప్రాంతమైన బెంగాల్ ను కలిపి ' హికీస్ బెంగాల్ గెజిట్ ' అన్నారు . ఆ పత్రికలోనే తొలి వ్యాపార ప్రకటన విడుదలైంది . వ్యాపార ప్రకటనల్కు నిలయమైన పత్రిక కాబటీ దీనిని ' ఒరిజినల్ కలకత్తా జనరల్ అడ్వటైజర్ ' అని

## సమాజాన్ని జాగృతం చేసేవి పత్రికలు మాత్రమే

కూడా పిలిచేవారు . అప్పటికి భారతదేశములో అక్షరాస్యత తక్కువ , ఇంగ్లిష్ తెలిసినవారూ తక్కువే అయినా వార్తా పత్రికకు తగినంత ఆదరణ లభించింది . ఈ ప్రజాదరణ గమనించిన కొందరు కొత్త వార్తాపత్రికల్ని ప్రచురించసాగారు. వీటిలో ఇండియన్ గెజిట్, కలకత్త జర్నల్, బెంగాల్ హరాకరు , జాన్ బుల్ ఇన్ ది ఈస్ట్ వంటివి ఉన్నాయి .భారతీయులు ప్రముఖం గా భారతీయ పత్రికా రంగం లోకి అడుగు పెట్టింది 1851 లో దాదాభాయ్ నౌరోజి ద్వారా ఆయన ప్రారంభించిన ఒక రాజకీయ పత్రిక వలన . స్వాతంత్ర భావాలు ను ప్రచారము చేయడం ధ్యేయము గా ఆ పత్రికలు పనిచేశాయి. ప్రత్రికలలో వస్తున్న ప్రమాదం బ్రిటిష్ పాలకులు గుర్తించారు .. తమ పాలనకు వ్యతిరేకం గా వచ్చే వార్తల్ని అడ్డుకునే లక్ష్యము తో 1878 లో సెన్సార్ చట్టాన్ని అమలులో పెట్టారు . అయినా నాయకులు ఏమాత్రము వెనుకంజవేయలేదు . ఎఫ్.సి.మెహతా 1882 లో కైసర్–ఎ–హింద్ పత్రికను ప్రారంభించారు. తాను చేపట్టిన సామాజిక సంస్కరణల ప్రచారానికి రాజా రామమోహన రాయ్ కూడా తన సొంత పత్రికను ప్రారంభించారు . పత్త్రికలకున్న పాత్రను స్వాతంత్ర్యయ పోరాటం లో పాల్గొన్న ప్రతీ నాయకుడు గుర్తించాడు . దాదాపు తొలితరం నాయకులందరూ తమ తమ ప్రాంతీయ భాషలలో గాని , ఇంగ్లీషులో లో గాని పత్రికలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరములో పత్రికలు పోషించిన పాత్ర అమోఘము . విద్యావ్యాప్తిలో పత్రికల సంఖ్య పెరిగింది . స్వాతంత్ర్యము సిద్ధించేనాటికి మనదేశములో 10 ముండి 12 ఆంగ్ల దినపత్రికలు ప్రముఖంగా ప్రచారములో ఉన్నాయి. వీటిలో టైమ్స్ ఆఫ్ ఇండియా , స్టేట్స్ మన్ , పయనీర్ పత్రికలు బ్రిటిష్ యజమానులు నడిపించేవారు. జాతీయ భావముతో చెన్నపట్నంలో " ది హిందూ" , ముంబై లో " ఇండియన్ ఎక్స్ ప్రెస్ " ఢిల్లి లో " హిందుస్తాన్ టైమ్స్ , కలకత్తాలో ' అమృత బజార్ ' ఉత్తర భారతం లో ' నేషనల్ హెరాల్డ్ ' , మధ్య భారతలో ' హితవాద ' వెలువడుతుండేవి . మద్రాస్ నుండి ' మెయిల్ ' అనే మరో దినపత్రిక కూడా వచ్చేది . ఆంగ్ల భాషాపత్రికలతో పాటుగా ప్రాంతీయ భాషలలోనూ పత్రికా రంగం వ్యాప్తిచెందింది . అన్ని భాషలవారూ పత్రికల ప్రచురణలో పోటీపడి ప్రచురించేవారు . ప్రతి భాషలో కొన్ని పత్రికలు అత్యున్నత స్థాయికి చేరడం ,ఆ తర్వాత కనుమరుగవడం జరిగింది .తెలుగునాట పాఠకులను విశేషం గా కదిలించిన పత్రికలు 'ఆంధ్ర పత్రిక 'కృష్ణా పత్రిక,గోల్కొండలు వాటి ప్రాచుర్యము క్రమముగా కోల్పోయి మూతబడ్డాయి. తెలుగు భాషకు సంబంధించినంతవరకు నిర్విఘ్నముగా వెలువడుతున్న వార్తాపత్రిక గా ' జమీన్ రైతు ' ని పేర్కొనవచ్చును . ఎనిమిది శతాబ్దాలకు పైగా ప్రచురణ చరిత్ర దీనికున్నది . మిగిలిన దేశాలలో ఎలా ఉన్నా మనదేశములో వార్తాపత్రికలు తొలి నుండి ఒక స్వతంత్ర విధానాన్ని అనుసరిస్తూనే వచ్చాయి . మన దేశములో వార్తాపత్రికలు ప్రారంభమైన తొలిరోజుల్లో ' గెజిట్ ' తన మోటో గా ఒక చక్కని వాక్యం పచురించింది . " మాది ఒక రాజకీయ , వ్యాపార పత్రిక ... అన్ని రాజకీయ పార్టీలకు స్థానము కల్పిస్తాం కాని ఏ రాజకీయ పార్టీ ప్రభావానికి లోను కాము " అన్న నాటి గెజిట్ లక్ష్యమే నేటికీ పత్రికలకు ఆదర్శము గా నిలుస్తుంది . ప్రాంతీయ భాషలలో కొన్ని పత్రికలు కొన్ని పార్టీల కొమ్ము కాసేవిగా ముద్రపడ్డాయి . అయితే అటువంటి రాజకీయ ముద్ర ఆయా పత్రికల ఎదుగుదలను ఏదో ఒక సమయం లో దెబ్బతీస్తుంది . రాజకీయ పార్టీలు తమ సిద్ధాంత ప్రచారానికి తమ కంటూ సొంత పత్రికలు ఉండాలని భావించాయి. కొన్ని సంస్థలు పత్రికల్ను నిర్వహిస్తున్నాయి .పత్రికలలో పెద్ద పీట రాజకీయ పత్రికలదే . ప్రాంతీయ భాషలలో పత్రికలకు అధిక ఆదరణ ఉండడం గమనించిన జాతీయ స్థాయి పత్రికలు ప్రాంతీయ ఎడిషన్లను ప్రారంభంచాయి. ఇండియా టుడే , సండే ఇండియన్ వంటి ఆంగ్ల పత్రికలు దక్షిణాది భాషలలో కూడా తమ ప్రచురణలు మొదలు పెట్టాయి . దేశ రాజధాని అయిన ఢిల్లి నగరం నుంచి పలు ప్రాంతీయ భాషా వార్తాపత్రికల ప్రచురణ ప్రారంభమైంది . ఢిల్లిలో మొత్తం 15 భాషలలో వార్తాపత్రి కలు వస్తున్నాయి.భారతదేశ జనాభాలో పత్రికలు చదివే పాఠకులు 20 శాతమే ఉన్నారు . అందులో కేవలం 10 శాతము మంది మాత్రమే పత్రికలను కొని చదువుతారు . మిగిలినవారు పత్రికలను పంచుకొని లేదా లైబ్రరీలలో చదువుతుంటారు . కొవిడ్ కారణం గా పత్రికా రంగం తీవ్రం గా ధెబ్బ తింధి.పాటకులు పత్రికలు ఇంటికి వేయించుకొవడం తగ్గింది.పేజీలు కూడా థగ్గినాయి.ఆన్ లైన్ లో పత్రికలు చదివే వారి సంక్య పెరిగింది. పెద్ద పత్రికల ధరలు కూడా సుమారు యేడు రూపాయలు వుంది. పత్రికలను కొని చదివే అలవాటు తెలుగువారిలో తక్కువగా ఉండడం భాధాకరమైన విషయమే. తమిళనాడు లో పత్రికలు కొని చదివే అలవాటు ఎక్కువ అవడం మూలాన పత్రికా రంగం బలము గా స్థిరము గా ఉంది . ఇక్కడ పత్రికలు ఇతర భాషలపత్రికలకన్న తక్కువ ధరకే అందించగలుగుతున్నాయి .పత్రికా నిర్వహణ లోకి కొత్తవారు ప్రవేశిస్తున్నారు . కొత్తదనం తీసుకొస్తున్నారు. పత్రికారంగం మంచి పోటీరంగం అయింది. పెరుగుతున్న సాంకేతిక ప్రక్రియను తగిన రీతిలో వినియోగించుకోగలిగిన వారికి పాఠక ఆదరణ ఏమాత్రం తగ్గడం లేదన్నది నిజము .విశ్లేషకుల అంచనా ప్రకారం ఇటీవల కాలం లో ప్రపంచవ్యాప్తం గా పత్రికా రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది . ఆర్ధిక సంక్షోభం తోడుగా టెలివిజన్ , ఇంటర్నెట్ దెబ్బకు ఆంగ్ల భాషాపత్రికలు బాగా దెబ్బతింటున్నవి.ఐరోపా , అమెరికా ఖండాలలో పత్రికలు పాఠకుల ఆదరణ పొందలేకపోయాయి . ఇటీవల సర్వే ప్రకారము ఐరోపా ఖండం లో పత్రికా పాఠకుల సంఖ్య కేవలం 4.80 కోట్లే. అదే అమెరికాలో ఆ సంఖ్య 9.70 కోట్లు . ఆ రెండు ఖండాలలోని పత్రికా పాఠకుల కలిపిన సంఖ్య కంటే ఎక్కువ మంది భారతదేశములో ఉన్నారు . మన దేశ పత్రిక పాఠకుల సంఖ్య 25 కోట్లు పైనే ఉంటారు అని అంచనా . ప్రపంచం మిగతా ప్రాంతాలలో పాఠకుల సంఖ్య తగ్గుతుంటే భారత్ లో ఏటా 10 శాతము వంతున పెరుగుతుంది . ఇది పత్రికారంగానికి , పాఠకులకు ఆనందం కలిగించే విషము . వార్తా ప్రసారరంగం లో పత్రికలదే పైచేయి అనే విషయము వాణిజ్య ప్రకటనారంగం కూడా నిర్ధారిస్తుంది . మిగిలిన ఎన్ని రకాలుగా వ్యాపార ప్రకటనలు విడుదల చేసినా వినియోగదారుడి మీద ప్రభావం చూపేది మాత్రం పత్రికా ప్రకటనలే అని వారు భావిస్తున్నరు . పత్రికల్లో ప్రకటనలు ఒకటికన్నా ఎక్కువసార్లు పాఠకుల దృష్టిని ఆకర్షిస్తుంది . అందుకే అడ్వర్టైజింగ్ బడ్జెట్ లో పత్రికా ప్రకటనకే ఎక్కువ కేటాయిస్తున్నారు:

# జంప్ జలానీలు ఎందరు?

■ తెలంగాణలో బీఆర్ఎస్‌కు కొత్త టెన్షన్ ■ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై హస్తం పార్టీ ఫోకస్ ■ పార్లమెంట్ ఎన్నికల గెలుపే లక్ష్యంగా స్కెచ్ ■ జిహెచ్ఎంసిలో పార్టీ బలోపేతంపై వ్యూహం ■ ఇప్పటికే పలు మున్సిపాలిటీలు హస్త గతం చేసుకున్న కాంగ్రెస్ ■ సీఎం రేవంత్‌తో ఎమ్మెల్యేల భేటీపై గులాబీ వర్గాల్లో గుబులు ■ అభివృద్ధి కోసమే సీఎంను కలిసామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ■ నమ్మశక్యం కాదంటున్న రాజకీయ విశ్లేషకులు ■ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారంటూ ప్రచారం

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై హస్తం పార్టీ ఫోకస్ పెట్టిందన్న ప్రచారం నడుస్తోంది. గులాబీ పార్టీపై ఆధిపత్యం చెలాయించాలంటే నియోజకవర్గాల్లోని బలమైన నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు రేవంత్‌రెడ్డి స్వయంగా పావులు కదుపుతున్నారా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు కొత్త టెన్షన్ మొదలైంది. ఓవైపు సీఎం రేవంత్‌రెడ్డి గులాబీ పార్టీపై రాజకీయంగా తీవ్ర విమర్శలు చేస్తుండటం మరోవైపు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు తరచూ ముఖ్యమంత్రితో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారుతోంది. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కూడా రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ కావడం గులాబీ వర్గాల్లో గుబులు రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు దఫాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా మారింది. అయితే 2014, 2018 ఎన్నికల తర్వాత గులాబీ పార్టీ అనుసరించిన విధానాలనే ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి కూడా అనుసరిస్తారా అన్న చర్చ సాగుతోంది. కొద్ది రోజుల క్రితం మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలుసుకున్నారు. అయితే.. వారంతా కాంగ్రెస్‌లో చేరుతారన్న చర్చ జోరందుకోవడంతో.. కేవలం నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చించేందుకే కలిశామని వివరణ ఇచ్చుకున్నారు. అంతకుముందే మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ ఓ కార్యక్రమంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ స్వామిగౌడ్‌తో పాటు ప్రకాశ్‌గౌడ్ ఇంటికి కూడా వెళ్లి భేటీ అయ్యారు. దీంతో వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జరిగింది. రేవంత్ రెడ్డిని ఇటీవలే మరో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. మాణిక్ రావు (జహీరాబాద్), సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), కొత్త ప్రభాకర్ రెడ్డి (దుబ్బాక), గూడెం మహిపాల్ రెడ్డి (పఠాన్ చెరు) ఇటీవల రేవంత్ రెడ్డితో చర్చించారు. మెదక్ జిల్లాకు సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జంప్ అవుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని బలపర్చేలా ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండ్రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సైతం సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఎన్నికల ముందే ఆయన పార్టీ మారుతారన్న ప్రచారం జరిగినా.. అది సాధ్యం కాలేదు. తాజా భేటీతో కృష్ణారెడ్డి హస్తం పార్టీలో చేరిపోనున్నారనే వార్తలకు బలం చేకూరింది. ఇదిలా ఉండగా.. ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దాదాపు 45 నిమిషాల పాటు ఆయనతో ఏకాంతంగా చర్చించినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రకాశ్‌గౌడ్ కూడా నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి మాత్రమే సీఎంను కలిశానని.. పార్టీ మారే ఆలోచన తనకు లేదని ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. ఓవైపు అవిశ్వాసాలతో మున్సిపాలిటీలు హస్తగతం కావడం మరోవైపు బీఆర్ఎస్ నేతల వరుస భేటీలతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో కొత్త టెన్షన్ మొదలైంది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భేటీ అయ్యారు. రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ప్రకాశ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. చాలాసేపు రేవంత్ రెడ్డితో ప్రకాశ్ గౌడ్ చర్చించారు. గత ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీచేసి ప్రకాశ్ గౌడ్ గెలిచిన విషయం తెలిసిందే. పాత పరిచయం అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌ని కలిసామని చెప్పినప్పటికీ కాంగ్రెస్ గెలు పొందని ప్రాంతాల ఎమ్మెల్యేలే కలవడంపై రాజకీయ చర్చకు కారణమవుతుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ చుట్టుపక్కల బీఆర్ఎస్‌కు ఊరట దక్కగా అధికారంలోకి వచ్చేందుకు వలసదారులున్న ప్రాంతంలో పాగా వేసేసామన్న ధీమాతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. కేవలం గ్రేటర్ పరిధిలోనే. హెచ్ఎండీఏ పరిధిలోని 30కి పైగా నియోజకవర్గాలనూ మజ్లిస్, బీఆర్ఎస్ పంచుకున్నాయి. కేవలం రెండు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. అందుకే ఇప్పుడు రేవంత్ రెడ్డి గ్రేటర్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారని ఈ క్రమంలోనే సైలెంట్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారని అంతా భావిస్తున్నారు. ముందుగా క్యాడర్ ఉన్న లీడర్లను ఆకర్షించడం ప్రారంభించారని ఫలితంగా రేవంత్ రెడ్డి మర్యాదపూర్వక భేటీలు నిర్వహించే గ్రేటర్ నేతల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోందన్నది మాత్రం వాస్తవం. కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్ పరిధిలో బలోపేతం కావడం ఇప్పుడు అత్యంత ముఖ్యం అన్నది ఆ పర్టీ నేతలలో కనిపిస్తున్న భావన. నిజానికి బీఆర్ఎస్ పార్టీ మొదటి సారిగా అధికారంలోకి వచ్చినప్పుడు గ్రేటర్ పరిధిలో కనీసం పోటీ చేసే పరిస్థితి కూడా లేదు. 2014లో బీఆర్ఎస్ మొదటి సారి అధికారంలోకి రాక ముందు జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో అభ్యర్థులు లేక పోటీ చేయలేకపోయారన్నదీ చేదు నిజం కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత.. ప్రభుత్వాన్ని స్థాపించిన తర్వాత ఎలా బలపడిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు., ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే వ్యూహంతో ముందుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.. పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడం వల్ల చాలా మంది నేతలు పార్టీని వీడిపోయారు. ఇలా వెళ్లిన వారితో పాటు బీఆర్ఎస్ లో అసంతృప్తిగా ఉన్న బలమైన నేతల్ని లాగేందుకు కాంగ్రెస్ పార్టీ మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకుని ఆదిశగా ముందుకు వెళుతోంది.

ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీలో సరైన ప్రాధాన్యం లభించని నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకుంటున్నా రనిపిస్తోంది. సబితా ఇంద్రారెడ్డి కోసం సీటు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమే అని తెలుస్తోంది.. తీగల కృష్ణారెడ్డి బాటలోనే రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు పయనించనున్నారని ఆ పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. .ఇక గ్రేటర్ లో భాగం అయినా తాండూరు సీనియర్ నేత పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, తీగల కృష్ణారెడ్డి కోడలు, రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ అనితా రెడ్డితో పాటు పలువురు కీలక నాయకులు కాంగ్రెస్ లో చేరేందుకు ముహుర్తం కోసం ఎదురు చూస్తున్నారని వినిపిస్తోంది. . పట్నం మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ తొలి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. కానీ 2018 ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి చేతిలో మహేందర్ రెడ్డి ఓటమి పాలయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో పైలట్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో పట్నం మహేందర్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీలో తగిన ప్రాధాన్యం లభించక పోవటంతో . ఆయన కూడా పార్టీ వ్యవహారాల్లో అంటీముట్టనట్లుగా వ్యవహరించిన విషయం ఇక్కడ గమనార్హం. 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పట్నం మహేందర్ రెడ్డి సిద్ధమయ్యారని తెలుసుకున్న కేసీఆర్.. హుటాహుటిన ఆయనకు మంత్రి పదవిని కట్టబెట్టారన్నది కూడా బహిరంగ రహస్యమే.. కాగా ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల కోసం వెతుకులాటలో ఉన్న కాంగ్రెస్‌కు అనుకోని అతిథిలా పట్నం మహేందర్ రెడ్డి కనిపించినట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే చేవెళ్ల ఎంపీ టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ నేతలు కొందరు పట్నం మహేందర్ రెడ్డి తో చర్చలు జరిపినట్టు సమాచారం. దీంతో పట్నం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇక పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి.. సీఎంను కలిసిన అంశంపై భిన్నంగా స్పందించడమే కాదు. తాను ఒకటి కాదు వంద సార్లు కలుస్తానని తేల్చి చెప్పిన ఆయన తనను ఉద్దేశ పూర్వకంగా టార్గెట్ చేయవద్దని ఆగ్రహం వ్యక్తం చేయటంతో పాటు తను ఎప్పుడు కావాలంటే అప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరుతానని స్పష్టం చేయటంతో ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్లటమే తరువాయన్న సంకేతాలు పంపినట్లయింది. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మర్యాదపూర్వక భేటీల వెనుక ఉన్నది పూర్తిగా రాజకీయమేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నది ఆతని సన్నిహిత వర్గాలే చెపుతున్నాయి. ఇందుకు ఈ భేటీలో ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఫోటోలు సైతం మీడియాలో రావటమే ప్రధాన అంశం. ఈ క్రమంలోనే త్వరలో మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా రేవంత్ రెడ్డి తో తన నియోజకవర్గాల్లోని సమస్యల పరిష్కారం పేరుతో సమావేశం కానున్నారని. వీరిలో ఎక్కువ మంది గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నేతలే ఉన్నారని తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల నాటికి గ్రేటర్ పరిధిలో బలోపేతం కావాలని.. బీఆర్ఎస్ ను బలహీనం చేయాలని.. రేవంత్ రెడ్డి టార్గెట్ గా పెట్టుకున్నారు. ఇప్పటికిప్పుడు నేరగా పార్టీలో చేర్చుకునే ఆలోచనలు చేయనప్పటికీ.. లోక్ సభ ఎన్నికల తర్వాత.. బీఆర్ఎస్ కు దెబ్బ మీద దెబ్బ వేయాలన్న లక్ష్యంతో ఉన్నట్లుగా చెబుతున్నారు. తనను రాజకీయంగా దెబ్బకొట్టేందుకు కేసీఆర్ ఎన్ని రకాల రాజకీయాలు చేశారో రేవంత్ రెడ్డికి గుర్తు ఉందని ఆయన అంత త్వరగా మర్చిపోరని సమయం చూసి.. బీఆర్ఎస్ ను ఎలా దెబ్బకొట్టాలో అలా కొడుతూనే ఉంటారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా రేవంత్ రెడ్డి చేరికల గేమ్ ప్లాన్ ను అండర్ ప్లే చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణ విద్యా శాఖలో వింతలు, విడ్డూరాలు, విచిత్రాలు

■ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు మోక్షం లభించేనా ? ■ విశ్వ విద్యాలయాలల్లో కాంట్రాక్టు ఆచార్యుల రెగ్యులర్ ఎప్పటికో? ■ తెలంగాణ తెలుగు అకాడమీ నిర్వీర్యం అయిన పట్టని ప్రభుత్వం ■ ఎయిడెడ్ వ్యవస్థ అస్తవ్యస్తం గా మారిన వైనం ■ విద్యాశాఖను ప్రక్షాళన చేయటం తక్షణ అవసరం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యా, వైద్యం ,ఉపాధి పై ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించింది. విద్యాశాఖను ప్రక్షాళన చేసి ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యాశాఖను ఎవ్వరికీ కేటాయించకుండా తానే స్వయంగా చూడటానికి కారణం విద్య పై తమకు ఉన్న ప్రత్యేక అభిమానంను తెలుపుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా శాఖలో విచిత్ర పరిస్థితి నెలకొంది. విద్యా శాఖలో రెండు రకాలైన ఉద్యోగస్తులు పనిచేస్తుంటారు.ఒకటి విద్యాబోధన ( టీచింగ్ ), రెండవది కార్యాలయ పనులు ( నాన్ టీచింగ్ ). పాఠశాలల స్థాయిలో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, భాషోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిలో ఉపన్యాసకులు, ప్రిన్సిపాల్ విశ్వవిద్యాలయం స్థాయిలో ఉపన్యాసకులు, ఆచార్యులు వీరినే అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, ఉపకులపతిలు ఉన్నారు.ఇంటర్మీడియట్ బోధించడానికి ఉపన్యాసకులుగా ఎంపికైన వారికి డిగ్రీ కళాశాల ఉపన్యాసకులుగా, ప్రిన్సిపాల్‌గా పదోన్నతులు సక్రమంగా లభిస్తున్నాయి. విశ్వవిద్యాలయం స్థాయిలో ఉపన్యాసకులు గా ఎంపికైన వారికి అసోసియేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా, ఉపకులపతులు గా పదోన్నతులు లభిస్తున్నాయి.

పాఠశాలల స్థాయిలో కార్యాలయ సిబ్బంది ( నాన్ టీచింగ్) లో ఆఫీస్ సబార్డినేట్ ( అటెండర్) గా ఉద్యోగం లో చేరిన ఉద్యోగులు రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, అసిస్టెంట్ డైరెక్టర్, డైరెక్టర్ స్థాయి వరకు పదోన్నతులు పొందుతున్నారు.విద్యబోధన చేసే ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, భాషా పండితుల కు ఎలాంటి పదోన్నతులు లేవు. ఉద్యోగంలో చేరినప్పటి నుండి పదవీ విరమణ చేసేవరకు కూడా ఎలాంటి పదోన్నతులు రాక నిరాశ, నిస్పృహలకు గురొతున్నారు.

గతంలో పాఠశాల స్థాయిలో ఎస్జీటీ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులు, డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ ( డైట్) కళాశాలల ఉపన్యాసకులు, ప్రిన్సిపాల్ లుగా, రాష్ట్ర విద్యా, శిక్షణ, పరిశోధన సంస్థ (ఎస్‌సీఈఆర్‌టీ)లో ప్రొఫెసర్లు గా, బ్యాచ్ లర్ ఇన్ ఎడ్యుకేషన్ (బి.ఎడ్)., మాష్టారు ఇన్ ఎడ్యుకేషన్ (ఎం.ఇడ్) కళాశాలల్లో ప్రొఫెసర్ లుగా పదోన్నతులు పొందేవారు. జూనియర్ కళాశాలల్లో ఉపన్యాసకులు గా పదోన్నతులు లభించేవి తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్ సీ ఈ ఆర్ టీ ) లో కొంత మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పేరిట, ఫారిన్ సర్వీస్ పేరిట అనేక సంవత్సరాల తరబడి పాతుకుపోయారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఉపాధ్యాయులు (ఎస్ సీ ఈ ఆర్ టీ ) లో డిప్యూటేషన్ పేరిట ఉపాధ్యాయులుగా కాకుండా ఉపన్యాసాకులుగా, ఆచార్యుల హెూదాల్లో చేస్తూ విద్యా వ్యవస్థ లో మార్పుల పేరిట ఉపాధ్యాయులపై ఒత్తిడిని, మానసిక ఆందోళనకు గురి చేశారు.తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం‌ స్వయంగా తనిఖీ చేసి 26 మంది డిప్యూటేషన్ లను రద్దు చేస్తున్నట్లు తెలంగాణా రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ సంచాలకురాలు ఉత్తర్వులను జారీ చేశారు. అవసరము మేరకు ఉపాధ్యాయులను పరీక్షలు నిర్వహించి అత్యున్నత ప్రతిభ ఉన్న వారిని ఎంపిక చేసుకుంటామని ప్రకటించడం తెలంగాణ రాష్ట్రంలోని అనేక మందికి ఆనందాన్ని కలిగించింది.

1996 తర్వాత పాఠశాల పాఠశాల స్థాయిలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ మేనేజ్మెంట్ లను ఒక్కటి చేస్తూ కామన్ సర్వీస్ రూల్స్ అమలు



చేయాలని పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు., దాని అనుబంధ ఉపాధ్యాయ సంఘాలు తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ను ఆశ్రయించడం ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏ మేనేజ్మెంట్ ఆ మేనేజ్మెంట్ గానే ఉండాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు, దాని అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ను ఆశ్రయించడం తో కోర్టు తీర్పు ప్రభుత్వ ఉపాధ్యాయులకు అనుకూలంగా రావడం పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల సంఘాలు మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ను ఆశ్రయించడం., సుప్రీంకోర్టు హైకోర్టు లోనే తేల్చుకోవాలని చెప్పడం ఈ విధంగా సర్వీస్ రూల్స్ సమస్య కోర్టులోనే ఉంది.పంచాయితీ రాజ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ పలుకు బడి ఉపయోగించి కోర్టు లో కేసులు ఉన్నా రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారా కామన్ సర్వీస్ రూల్స్ ను అమలు చేపించుకోవాలని అనేక ప్రయత్నాలు చేశారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం గట్టిగా ప్రతిస్పందించడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ కామన్ సర్వీస్ రూల్స్ సమస్య కోర్టు లోనే ఉంది.ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఎన్ని సంవత్సరాలు గడిచినా కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వస్తుందనే నమ్మకంతో ఉన్నారు.ప్రభుత్వంలో విద్యా శాఖ ఒక్కటే కాదు ఇంకా అనేక డిపార్టెంట్లు ఉన్నాయని అన్నింటినీ వదిలి విద్యాశాఖ కు కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేయడం సాధ్యం కాని విషయం గా కొట్టి పారేస్తున్నారు.పంచాయితీరాజ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఏ విధంగానైనా కామన్ సర్వీస్ రూల్స్ సాధించి తీరుతామని అంటున్నారు.పంచాయితీ రాజ్ పాఠశాలలు ఎక్కువగా ఉండడం, ప్రభుత్వ పాఠశాలలు తక్కువగా ఉండడంతో పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సభ్యత్వం కోసం పరిష్కారం కాని సమస్యను పరిష్కరిస్తామని కాలయాపన చేస్తూ తమ స్వీయ ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యను పణంగా పెడ్తున్నారు. అనేక వందల , వేల మంది ఉపాధ్యాయులు ఉన్నత చదువులు డిగ్రీలు, పి.జి.లు.,పిహెచ్.డి లు చేసి 30,35 సంవత్సరాల అనుభవం గడించి ఎంతో ప్రతిభావంతులున్నప్పటికి ఎలాంటి పదోన్నతులు నోచుకోకుండానే పదవీ విరమణ పొందుతున్నారు. ఆర్థికంగానూ నష్టపోతున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములలో ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంకు నోచుకోకుండానే కోర్టు లోనే ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములలో రాష్ట్ర ముఖ్యమంత్రులు, విద్యా శాఖ మంత్రులు, విద్యా శాఖ సబంధిత అధికారులు ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలనుకుంటే కోర్టు కేసులు అడ్డంకులు సృష్టిస్తున్నాయి.ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములలో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు ప్రభుత్వ, పంచాయతీ రాజ్ మేనేజ్మెంట్ వారిగా చేస్తున్నారు.జిల్లాస్థాయిలో మేనేజ్మెంట్ వారిగా పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నాయి.రాష్ట్రస్థాయి పోస్టుల విషయానికి వచ్చేసరికి సర్వీస్ రూల్స్ అడ్డంకులు కావడంతో డైట్, ఎస్సీఆర్టీ ఈ,బి.ఎడ్ కళాశాలల్లో పోస్టులను భర్తీ చేయకుండా అలాగే వదిలేస్తున్నారు.శిక్షణ కళాశాలల్లో ఉపన్యాసకులు లేకుండా శిక్షణ తీసుకుంటున్న ఉపాధ్యాయులకు సరైన బోధన, మార్గదర్శనం అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలోని 10 జిల్లాలను 33 జిల్లాలుగా మారుస్తూ 317 జీ.వో జారీ చేయడం ఉద్యోగుల సర్దుబాటు అంటూ జూనియర్ లను మారుమూల ప్రాంతాలకు కేటాయించడంతో 317 జీ.వో బాధిత ఉపాధ్యాయులు తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ను ఆశ్రయించడం జరిగింది.హై కోర్టు స్టే ఇవ్వడం తో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది.స్పౌజ్ సమస్యలు, గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులకు యూనియన్ పాయింట్ల సమస్య ఈ విధంగా విద్యా శాఖ ను చిక్కుముడుల శాఖ గా మార్చి వేశారు.తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీలు, పదోన్నతులు జరిగిన విద్యా శాఖ లో కోర్టు కేసు అంటూ వాయిదా పడుతూ వస్తుంది.తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక ఎనిమిది సంవత్సరాలు, బదిలీలు లేక ఆరు సంవత్సరాలు కావొస్తున్న కోర్టు కేసు అడ్డంకిగా మారింది.

ఉపాధ్యాయుల పదోన్నతులపై కోర్టులో ఎలాంటి కేసు లేదు. పదోన్నతులు ఇస్తే ఖాళీ పోస్టులు ఏర్పడుతాయి కొత్త ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి అవకాశం ఉంటుంది.అనేక వేల మంది ఉపాధ్యాయ శిక్షణ పొంది ప్రభుత్వ ఉపాధ్యాయ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ శాఖలలో పోస్టులను భర్తీ చేస్తున్నప్పటికీ విద్యా శాఖ లో ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ రావడం లేదని నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో ఉపన్యాసకుల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేస్తారు.ఇటీవల కాంట్రాక్టు ఉపన్యాసకులను పర్మినెంట్ ఉపన్యాసకులుగా నియమించారు.2000 సంవత్సరం వరకు పాఠశాలలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ ఉపాధ్యాయులకు అర్హత కలిగిన వారిని జూనియర్ కళాశాలల్లో ఉపన్యాసకులుగా పదోన్నతులు లభించేవి.తర్వాత జూనియర్ కళాశాలల్లో పాఠశాల ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కొంతమంది పి.ఈ.టి., స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు ద్వారా జూనియర్ కళాశాలల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపన్యాసాకులుగా పదోన్నతులు పొందారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులను జూనియర్ కళాశాలల్లో ఉపన్యాసకులుగా పదోన్నతులు లభించడంతో పాఠశాలలలో బోధించే ఉపాధ్యాయులకు జూనియర్ కళాశాలల్లో ఉపన్యాసకులుగా పదోన్నతులు లభిస్తాయని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో ఆచార్య పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వ అనుమతి మేరకు అన్ని పరీక్షలను నిర్వహించి రెగ్యులర్ ఆచార్యుల మాదిరిగానే ఇంటర్వ్యూలు నిర్వహించి తీసుకున్నారు.అన్ని అర్హతలు, అనుభవం కలిగిన ఆచార్యులను ఎంపిక చేసి కాంట్రాక్టు ఆచార్యులు అని అంటున్నారు.

(మిగతా రేపటి సంచికలో)

# బిజినెస్



## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. సోమవారం నాటి ట్రేడింగ్లో భారీ లాభాలు చవిచూసిన మార్కెట్లు.. భారీ నష్టాలను మూట గట్టు కున్నాయి. గురువారం కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్ను ప్రవేశపెట్టనుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ గురువారం వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో మదుపరులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా రిలయన్స్, ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రోజంతా మోస్తరు నష్టాల్లో కొనసాగిన సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో మరింత కుంగాయి. ఉదయం 72,000.20 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 71,075.72 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 801.67 పాయింట్ల నష్టంతో 71,139.90 వద్ద ముగిసింది. నిఫ్టీ 229 పాయింట్ల నష్టంతో 21,508.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.11గా ఉంది. సెన్సెక్స్లో బజాజ్ ఫైనాన్స్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, ఎస్బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 82.58 వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 2,034 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## జమ్మూ కాశ్మీర్ బ్యాంక్‌తో మారుతీ సుజుకి ఎంఓయు



న్యూఢిల్లీ : ఇన్వెంటరీ ఫండింగ్ కోసం జమ్మూ కాశ్మీర్ బ్యాంక్తో మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ సంతకం చేసినట్లు మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ ప్రకటించింది. ఈ కొత్త కూటమి దేశవ్యాప్తంగా ఉన్న 4000 మారుతి సుజుకి విక్రయ కేంద్రాలను వారి వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం సమగ్ర ఇన్వెంటరీ ఫండింగ్ ఆప్షన్లతో సాధికారతను అందిస్తుంది.
మారుతీ సుజుకి నుండి అలైడ్ బిజినెస్కు చెందిన -మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ మరియు జనరల్ మేనేజర్ విశాల్ శర్మ సమక్షంలో ఎంఓయు సంతకం చేయబడింది; మరియు మిస్టర్ బల్దేవ్ ప్రకాష్, మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓ సుధీర్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అశుతోష్ సరీన్, జమ్మూ అండ్ కాశ్మీర్ బ్యాంక్ జనరల్ మేనేజర్, అలాగే రెండు సంస్థలకు చెందిన ఇతర సీనియర్ సభ్యులు పాల్గొన్నారు. అ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, ఒక కంపెనీగా, మా వ్యాపారానికి నిజంగా పునాదిగా నిలిచే బలమైన డీలర్ నెట్వర్క్ గురించి మేము గర్విస్తున్నాము. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ మరియు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వారి సంసిద్ధతను నిర్ధారించడంలో మా డీలర్లకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము. జమ్మూ- కాశ్మీర్ బ్యాంక్తో మా సహకారం మా డీలర్ భాగస్వాముల కోసం ఇన్వెంటరీ నిధుల కోసం వినూత్న ఫైనాన్సింగ్ పరిష్కారాలపై దృష్టి సారిస్తుందని తెలిపారు.

## పబ్లిక్ ఇష్యును ప్రారంభించిన ఇండెల్ మనీ

హైదరాబాద్ : గోల్డ్ లోన్ సెక్టార్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎన్బిఎఫ్సిలలో ఒకటైన ఇండెల్ మనీ లిమిటెడ్, రూ.1,000 ముఖ విలువ కలిగిన సెక్యూర్డ్ ఎన్సిడిల 4వ పబ్లిక్ ఇష్యూను ప్రకటించింది. ఈ ఇష్యూ ఈరోజు, అంటే జనవరి 30, 2024న తెరవబడుతుంది మరియు ఫిబ్రవరి 12, 2024 సోమవారం నాడు ముగుస్తుంది ఇండల్ మనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఉమేష్ మోహనన్ మాట్లాడుతూ, గోల్డ్ లోన్ పరిశ్రమలో మా స్థానాన్ని మెరుగుపరచుకోవడానికి మరియు మా కార్యకలాపాలను విస్తరించడానికి, మా పోటీతత్వ బలాలను ఉపయోగించుకోవడానికి మా వ్యాపార వ్యూహం రూపొందించబడింది. ఆర్థిక సంవత్సరం 2024 మొదటి అర్ధభాగంలో కంపెనీ లాభదాయకత రికార్డు స్థాయిలో 568.86% పెరగడం, బలమైన ఏయుఎం వృద్ధి, గోల్డ్ లోన్ల కోసం పెరిగిన డిమాండ్, సవాలుతో కూడిన వ్యాపార వాతావరణం ఉన్నప్పటికీ కొత్త ప్రాంతాలకు విస్తరణ మరియు కార్యాచరణ సామర్థ్యాల కారణంగా అద్భుతమైన పనితీరును ప్రదర్శించింది. కొత్త బ్రాంచ్లను తెరవడం ద్వారా మా బ్రాంచ్ నెట్వర్క్ను విస్తరించడం , మా లోన్ పోర్ట్ఫోలియోను వృద్ధి చేయడం కొనసాగించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. పెరిగిన రాబడి, లాభదాయకత మరియు విజిబిలిటీ బ్రాంచ్ నెట్వర్క్ను నడిపించే అంశాలు. ఈ ఇష్యూ తో, మేము మా నిధుల వనరులను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము... అని అన్నారు.




## శాంసంగ్ 100 మిలియన్ల గెలాక్సీ ఫోన్లు

గురుగ్రామ్ ప్రీమియం సెగ్మెంట్ రెండంకెల వృద్ధిని సాధిస్తున్నశాంసంగ్ ఫ్లాగ్షిప్ స్మార్ట్ఫోన్లు బాగా పనిచేశాయి. భారతదేశంలో గెలాక్సీ ఎస్ 23 సిరీస్ అమ్మకాలు గెలాక్సీ ఎస్ 22 సిరీస్తో పోలిస్తే 1.4 రెట్లు ఉన్నాయి
ఈ సంవత్సరం, మేము గెలాక్సీ ఎస్ 24 సిరీస్తో ఏఐ శక్తిని ఏకీకృతం చేయడం ద్వారా పరిశ్రమ నమూనాను మార్చామని సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో వెలువరించారు. ప్రజలు ఇప్పటికే తమ స్మార్ట్ఫోన్లను దాదాపు ప్రతి దానికీ ఉపయోగిస్తున్నందున, ఏఐ సాంకేతికతకు మొబైల్లు ప్రాథమిక యాక్సెస్ పాయింట్గా మారుతాయని మేము విశ్వసిస్తున్నామన్నారు. గెలాక్సీ ఎస్ 24 సిరీస్తో, గెలాక్సీ ఏఐ ద్వారా వినియోగదారు అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చాలని మేము గట్టిగా నమ్ముతున్నామన్నారు. ఇప్పటికే. 1 బిలియన్ కంటే ఎక్కువగెలాక్సీ కస్టమర్లతో మొబైల్ పరిశ్రమలో శాంసంగ్ అగ్రగామిగా ఉంది. అందరి సహకారంతో, గెలాక్సీ ఏఐ తో ముందుకు వచ్చాము, ఇది 'మొబైల్ ఏఐ కోసం గ్లోబల్ స్టాండర్డ్' అవుతుంది. వినియోగదారులను కమ్యూనికేషన్ అడ్డంకులను అధిగమించడానికి, వారి ఉత్పాదకతను మెరుగుపరచడానికి మరియు మునుపెన్నడూ లేని విధంగా సృజనాత్మకతను వెలికి తీయడానికి వీలు కల్పిస్తుంది.
గెలాక్సీ ఎస్ 24 సిరీస్తో సహా, మేము గెలాక్సీ ఏఐ ని ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 మిలియన్ గెలాక్సీ మొబైల్ పరికరాలకు తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## గుజరాత్ వైబ్రెంట్ సమ్మిట్ 2024లో దేవ్ లాబ్టెక్ వెంచర్స్ లి. 1020 మిలియన్ల పెట్టుబడికి ఒప్పందం

ముంబై, : భావ్నగర్ ఆధారిత లిస్టెడ్ కంపెనీ దేవ్ ల్యాబ్టెక్ వెంచర్స్ లిమిటెడ్, గుజరాత్ వైబ్రాంట్ సమ్మిట్ 2024లో భారత ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. 2024 జనవరిలో గాంధీనగర్లో ప్రధాని నరేంద్ర మోదీ. సెమీ-కండక్టర్స్ ప్లేట్స్ (ఎలక్ట్రికల్, మెకానికల్, థర్మల్ మరియు ఆప్టికల్), కటింగ్ టూల్స్ బ్లేడ్లు మరియు లేజర్ మెషీన్లలో విస్తృత శ్రేణి అప్లికేషన్లను కలిగి ఉన్న ఎకో ఫ్రెండ్లీ ల్యాబ్ పెరిగిన వజ్రాల తయారీలో విస్తరణ కోసం 1020 మిలియన్ల పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తోంది. ఈ విస్తరణ 500 కంటే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలను కూడా అందిస్తుంది. ల్యాబ్లో పెరిగిన వజ్రాల పరిశ్రమ మేక్ ఇన్ ఇండియా మిషన్ కింద ప్రభుత్వం నుండి చాలా ప్రోత్సాహకాలు మరియు ప్రమోషన్లను అందించింది మరియు ఆర్ డి గ్రాంట్, విత్తనాలపై దిగుమతి సుంకాలను తగ్గించడం ద్వారా పర్యావరణ అనుకూలమైన ల్యాబ్ గ్రోన్ వజ్రాల ఉత్పత్తిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో బడ్జెట్లో మరింత ముందుకు వచ్చింది. అటువంటి ఒప్పందంపై సంతకం చేసిన ల్యాబ్ గ్రోన్డ్ డైమండ్స్ కేటగిరీలో మా కంపెనీ మాత్రమే. ల్యాబ్లో పెరిగిన వజ్రాల కోసం ప్లాస్మా టెక్నాలజీతో కూడిన పూర్తి ఆటోమేటిక్ మెషీన్లను- ఎంపిసివిడి ని ఏర్పాటు చేయడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే ప్రతిష్టాత్మక వ్యాపార ప్రణాళికతో. ఇది ఎగుమతులపై దృష్టి సారించింది మరియు అభివృద్ధి చెందిన మార్కెట్ను అందిస్తుంది. కంపెనీ బిఎస్ఈ ఎస్ఎంఈ 29/3/2023న జాబితా చేయబడింది మరియు ఐపిఓ మార్చి 21, 2023న ముగిసింది. ఇష్యూ ధర రూ. 51 షేర్లు

## ఐటి కాన్పూర్‌తో శాంసంగ్ ఇనిస్టిట్యూట్ అవగాహన



గురుగ్రామ్: శాంసంగ్ ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్, నోయిడా ఐఐటి కాన్పూర్ ద్వారా ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులను కలిగి ఉన్న కీలక వృద్ధి రంగాలపై దృష్టి పెట్టడానికి ఐదు సంవత్సరాల కాలానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్ తో అవగాహన ఒప్పందం () కుదుర్చుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు శాంసంగ్ ఇంజనీర్లు, విద్యార్థులు పరిశ్రమకు సిద్ధంగా ఉండటానికి సహాయం చేస్తున్నారు. ఈ పరిశోధన ప్రాజెక్టు ఆరోగ్యం, విజువల్, ఫ్రేమ్వర్క్ మరియు బి2బి భద్రత మరియు జనరేటివ్ఏ ఐ మరియు క్లౌడ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల వంటి ప్రాంతాలను విస్తరించి ఉంటాయి. నోయిడా మేనేజింగ్ డైరెక్టర్ మి క్యుంగ్యున్ ఐఐటి కాన్పూర్లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ ప్రొఫెసర్ తరుణ్ గుప్తా అవగాహన ఒప్పందంపై సంతకం చేశారుఐటి కాన్పూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ . గణేష్; ఐటి కాన్పూర్లోని రసాయన శాస్త్ర విభాగం నుండి ప్రొఫెసర్ సందీప్ వర్మ; ఐటి కాన్పూర్లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ప్రొఫెసర్. తుషార్ సంధాన్; శాంసంగ్ నుండి ఇతర సీనియర్ ప్రతినిధుల సమక్షంలో ఈ వేడుక జరిగింది.

## అటల్ ఇన్నోవేషన్ మిషన్‌తో ఒప్పో ఇండియా భాగస్వామ్యం

ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్తో కలిసి, త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈహెచ్ఎస్ఎస్ప బ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ఏటీఎల్ ద్వారా ఒక-ఏడాదిలో చేరుకున్న మైలురాయిని గుర్తుచేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ను నిర్వహించింది. సెయింట్ పాల్స్, సమీపంలోని సముదాయాల లోని పాఠశాలల విద్యార్థులు గత ఏడాదిలో అభివృద్ధి చేసిన రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ ప్రాజెక్టను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సాధికారత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృష్టించడం, యువతలో ఎంటర్ప్రెన్యూర్షిప్ మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న అంశాలకు అనుగుణంగా ఉంది. నీతి ఆయోగ్లోని అటల్ ఇన్నోవేషన్ మిషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ దీపాలీ ఉపాధ్యాయ్, కేరళ డెవలప్మెంట్, ఇన్నోవేషన్ స్ట్రాటజిక్ కౌన్సిల్ ప్రోగ్రామ్ కన్సల్టెంట్ బిజు పరమేశ్వరన్ వంటి సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు అతిథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. త్రిసూర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులు, ఏటీఎల్ క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.అంజార్, మరియు ఎంపిక చేసిన ఏటీఎల్ మెంటర్లు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న వారంతా ప్రశంస, ప్రమాణ పత్రాలు అందుకున్నారు. వీరిలో 20 కన్నా ఎక్కువ దరఖాస్తులలో మొదటి మూడు ప్రాజెక్టకు చెందిన విద్యార్థులు తమ అత్యుత్తమ సృజనాత్మకత మరియు అంకితభావానికి గుర్తింపుగా ఒప్పో ఇండియా నుంచి ప్రత్యేక ప్రశంస పత్రాలు, ప్రోత్సాహకాలను అందుకున్నారు.




## కేర్ ఎడ్జ్ రేటింగ్స్ రేటింగ్ మెథడాలజీ

ముంబై, : కేర్ ఎడ్జ్ రేటింగ్స్ తన రేటింగ్ మెథడాలజీని ఆవిష్కరించింది, ఇది ప్రపంచ రేటింగ్ స్థాయిలో సార్వభౌమ రుణ జారీదారుల క్రెడిట్ ప్రొఫైల్ను అంచనా వేయ డానికి ఉపయోగించబడుతుంది. సార్వభౌమ రేటింగ్ అనేది సార్వభౌముడు తన రుణాన్ని పూర్తిగా మరియు సకాలంలో తీర్చడానికి అతని సామర్థ్యాన్ని మరియు సుముఖతను అంచనా వేస్తుంది. ఈ సందర్భంగా కేర్ ఎడ్జ్ రేటింగ్స్ ఎండీ, సీఈఓ మెహుల్ పాండ్యా మాట్లాడుతూ, గ్లోబల్ నాలెడ్జ్ బేస్డ్ ఆర్గనైజేషన్ గా ఎదిగే దిశగా తమ ప్రయాణంలో ఇదొక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. మా పద్ధతిని ఉపయోగించి కేటాయించిన రేటింగ్లు, భవిష్యత్తులో, పెట్టుబడిదారులకు సహాయపడతాయి మరియు మార్కెట్లో అభిప్రాయాల వైవిధ్యాన్ని పెంచుతాయి. అలా పొందిన ప్రపంచ మార్కెట్లపై అవగాహన కేర్ ఎడ్జ్ రేటింగ్స్ కు మా దేశీయ రేటింగ్స్ లో కూడా ఇలాంటి ధోరణులను చేర్చడానికి దోహదపడుతుందన్నారు. కేర్ ఎడ్జ్ రేటింగ్స్ చీఫ్ ఎకనమిస్ట్ రజనీ సిన్హా మాట్లాడుతూ,'ఆర్థిక నిర్మాణం, స్థితిస్థాపకత, ఆర్థిక బలం అనే రెండు స్తంభాలు మెథడాలజీలో సాపేక్షంగా ఎక్కువ బరువును కలిగి ఉంటాయి. ఎందుకంటే ఆర్థిక నిర్మాణం మరియు స్థితిస్థాపకత అనేది ఏదైనా ఆర్థిక వ్యవస్థకు పునాది మరియు స్థిరంగా ఎదగడానికి మరియు సంభావ్య షాక్లను గ్రహించే దాని సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఇంకా, ఆర్థిక బలం ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణను ప్రతిబింబిస్తుంది మరియు సార్వభౌమ రుణ పరిమాణంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇంకా, ఈ రెండు స్తంభాల అంచనా ఇతరులతో పోలిస్తే సాపేక్షంగా ఎక్కువ పరిమాణాత్మకమైనదన్నారు.

## దక్షిణాదిన 62 కొత్త మార్కెట్లలో ఐకియా డోర్‌స్టెప్ డెలివరీ సేవలు

ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా , తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్ కోడ్లకు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఐకియా స్టోర్ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు మరియు పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్ల ఉత్సాహం, డిమాండ్ మరియు సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగింది. ఈ కొత్త కస్టమర్ మీటింగ్ పాయింట్లు 7,500కి పైగా చక్కగా రూపొందించబడిన, సరసమైన, మంచి నాణ్యత, పనితీరు మరియు స్థిరమైన గృహోపకరణ ఉత్పత్తులతో పాటు ఇంటి కోసం ఆచరణాత్మక పరిష్కారాలను బ్రాండ్ వెబ్సైట్ ద్వారా లేదా దాని షాప్ బై ఫోన్ సహాయ సేవ ద్వారా ఆన్లైన్లో ఆర్డర్ చేయవచ్చు. ఐకియా ఇండియా సీఈఓ సీఎస్ఓ (చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్) సుసానే పుల్వెరెర్, మాట్లాడుతూ , ఐకియా గత ఐదు సంవత్సరాలుగా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ నుండి అశేష సంఖ్యలో కస్టమర్ ప్రేమ మరియు నమ్మకాన్ని పొందింది. ఈ మార్కెట్లలో మా పరిధిని మరింత విస్తరించడం అంటే మా కస్టమర్లకు ఐకియాని మరింత అందుబాటులోకి తీసుకురావడం, మరింత సౌకర్యవంతంగా మార్చటం మరియు నిజంగా ఓమ్నిఛానెల్ చేయడం. ఈ-కామర్స్లో గొప్ప సంభావ్యతను మేము చూస్తున్నాము, ఎక్కువ మంది భారతీయులకు మా పరిష్కారాలను అందించటానికి అది స్ఫూర్తినందిస్తుంది. ఈ రాష్ట్రాల్లోని మా ప్రస్తుత భౌతిక స్టోర్స్ యొక్క పంపిణీ సామర్థ్యాలపై ఆధారపడి ఆన్లైన్ ఛానెల్ల నుండి వస్తోన్న డిమాండ్ను అందుకోనున్నాము. ఈ అభివృద్ధి చెందు తున్న నగరాలు ఆన్లైన్ రిటైల్ వృద్ధికి కీలకమైన కేంద్రాలు, మరియు భారతదేశంలోని మా అనేక మంది కస్టమర్ల ఇళ్ల వద్దకే ఐకియా అనుభవాన్ని తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము... అని అన్నారు.




## ఎల్జి క్యూఎన్ఇడి 83 సిరీస్ విడుదల

హైదరాబాద్... దేశంలోని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్ బ్రాండ్ ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఎలల్జి క్యూలెడ్ 83 సిరీస్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది, ఇది ఎల్ఈడి తదుపరి తరం పరిణామం హైదరాబాద్లో. విజువల్ ఎక్సలెన్స్ మరియు లీనమయ్యే వినోదం కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడం, 83 సిరీస్ ద్వారా సంపూర్ణ వీక్షణ అనుభవాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. హైదరాబాద్లోని క్రోమా కూకట్పల్లి స్టోర్లో ఈ లాంచ్ జరిగింది మరియు ప్రత్యేకంగా 55 క్యూఎన్ఇడి 83 మోడల్ను ఆవిష్కరించారు. ముఖ్య హాజరీలలో రీజనల్ బిజినెస్ హెడ్ శశి కిరణ్ రావు మరియు బ్రాంచ్ మేనేజర్ జీవన్ కొమ్మినేని ఉన్నారు. ఈ లాంచ్పై రీజనల్ బిజినెస్ హెడ్ శశి కిరణ్ రావు మాట్లాడుతూ అభిమానం మరియు ఆవిష్కరణల పట్ల మా అంకితభావాన్ని ప్రదర్శిస్తూ, హైదరాబాద్లో క్యూఎన్ఇడి 83 టీవీలను ప్రదర్శించడానికి మేము సంతోషిస్తున్నామన్నారరు డాల్బీ విజన్ మరియు అట్మాస్ సపోర్ట్తో, ఈ టీవీలు సినిమాటిక్ అనుభవాన్ని మెరుగుపరుస్తాయి, స్క్రీన్పై ప్రతి క్షణానికి స్పష్టమైన స్పష్టత మరియు లీనమయ్యే ధ్వనిని అందిస్తాయి.

## మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్స్ తృతీయ త్రైమాసిక ఫలితాలు

హైదరాబాద్ : మైండ్స్పేస్ బిజినెస్ పార్క్స్ భారతదేశంలోని నాలుగు కీలక కార్యా లయ మార్కెట్లలో ఉన్న క్వాలిటీ గ్రేడ్ ఏ ఆఫీస్ పోర్ట్ఫోలియో యజమాని మరియు డెవలపర్, డిసెంబర్ 31, 2023.తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను నివేదించింది. ఈ ఫలితాలపై ఇన్వెస్ట్మెంట్ మేనేజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రహేజా కార్ప్ , మైండ్స్పేస్ మేనేజర్, రమేష్ నాయర్ మాట్లా డుతూ, మేము ఈ త్రైమాసికంలో ఆరోగ్యకరమైన వృద్ధిని సాధించాము. ఒక ఆఫ్ ఐటెమ్లను మినహాయించి, మా ఈ ఆర్థిక ఏడాది తృతీయ త్రైమాసికంలో గత సంవత్సరం కంటే 10.4% పెరిగింది. ఇటీవలి ఎస్ఈజెడ్ తరలింపు లీజింగ్ను పెంచుతుంది మరియు మా వ్యూహాలు ఎస్ఈజెడ్ స్థలాలను లీజుకు ఇవ్వడానికి, పోర్ట్ఫోలియో ఆక్యుపెన్సీని మెరుగుపరచడానికి మరియు నిష్క్రియ ఆస్తులను ఆదాయంగా మార్చడానికి సిద్ధంగా ఉన్నాయి. మేము మా 4.4 ఎంఎస్ఎఫ్ డెవలప్మెంట్ పైప్లైన్ను రాబోయే 1-3 సంవత్సరాలలో అత్యుత్తమ భద్రత మరియు డిజైన్ అంశాలతో అనుసంధానం చేయడానికి ట్రాక్లో ఉన్నాము.


OFFICE OF THE RETURNING OFFICER
**SAHARAYN UNIVERSAL MULTIPURPOSE SOCIETY LIMITED**
**Regd. Office:** 195, Zone-1, In Front of D.B. Mall, M.P. Nagar, Bhopal, Madhya Pradesh-462011
**Tel.:** 0755-4296180, **Email ID:** sumsl.cooperative@sumsl.in, sumsl.cooperative@gmail.com

**To all members, notice is hereby given for conducting the Election of Delegates in terms of the provisions of bye-laws and Subsidiary Rules for Constituting a Smaller Representative General Body of Saharayn Universal Multipurpose Society Limited, election programme is as under:**

| | | |
|---|---|---|
| 1) | Place of filing Nominations : | As Mentioned below for Respective Constituencies |
| 2) | Date & Time of filing Nominations : | 20/02/2024 From 10:00 A.M to 03:00 P.M. |
| 3) | Date and Time of publication of list of Nominations Received : | 20/02/2024 05:00 P.M. |
| 4) | Date and Time of Scrutiny of Nominations Received : | 21/02/2024 From 10:00 A.M. to 03:00 P.M. |
| 5) | Date and Time of publication of list of valid Nominations : | 21/02/2024 05:00 P.M. |
| 6) | Date and Time of withdrawal of Nominations : | 22/02/2024 From 10:00 A.M. to 04:00 P.M. |
| 7) | Date and Time of Publication of list of final Nominations : | 22/02/2024 5:00 P.M. |
| 8) | Date, Time of Voting, if necessary : | 24/02/2024 From 08:00 A.M. to 03:00 P.M. |
| 9) | Date, Time of counting & declaration of the result : | 24/02/2024, Immediately after the voting is over |

**One Delegate to be elected from each constituency, name of constituency and venues for voting are mentioned below :**

| Name of constituency | Venue for Voting |
|---|---|
| Ahmedabad | 301, 302 3rd Floor, Rajlaxmi Plaza, Near Hajipura Garden, Ahmedabad, Gujarat- 380004 |
| Ambala | H. No. 5744, Ist Floor, Near Golden Transport Building, above Corp. Bank, Nicholson Road, Ambala, Haryana- 133001 |
| Aurangabad | K P Agarwal Complex, M.G.Road, Aurangabad, Bihar- 824101 |
| Ayodhya | In front of Dutta Dairy, Rishi Tola, Fatehganj Ayodhya, Uttar Pradesh -224123 |
| Azamgarh | 291/9, Civil Lines, Opp. Sudarshan Das Petrol Pump, Azamgarh, Uttar Pradesh- 276001 |
| Bahraich | S N Tower Gonda Road, HDFC Bank 3rd Floor Bahraich, Uttar Pradesh- 271801 |
| Ballia | C/O Chandrawati Devi, Central Bank Of India, Sri Nath Baba Road, Rasra, Ballia, Uttar Pradesh-221712 |
| Barabanki (W) | Preet Bihar Colony, St. Anthony School , Barabanki, Uttar Pradesh- 225001 |
| Bareilly | 186, Near Post Office, Patanjali Store, Bareilly, Uttar Pradesh- 243001 |
| Basti (SC/ST) | Infront of S K Pandey Inter College, Near Zamiya Complex, Station Road, Basti, Uttar Pradesh-272002 |
| Bhagalpur | 2nd Floor, Chandralok Complex, Ghantaghar Bhagalpur, Bihar- 812001 |
| Bhopal (SC/ST) | 1st Floor Sahara India Kunj, 195, Zone-1, M.P. Nagar, Bhopal, Madhya Pradesh-462011 |
| Bhubaneswar | Plot No. 702, Ice Factory Lane, Bandhan Cards Building, Bhubaneswar, Khordha, Odisha-751006 |
| Bokaro (SC/ST) | Bari Co-operative Colony, Plot No 307, Bokaro Steel City, Sector 12, Bokaro, Jharkhand-827012 |
| Champaran | Above V-Mart Mall, Near Janpul Chowk, Main Road, Motihari, East Champaran, Bihar- 845401 |
| Chandigarh | SCO 1110-1111, 2nd Floor, Sector 22-B, Chandigarh, Punjab-160022 |
| Cuttack | Shishu Bharati High School, Sector-6, Plot No. PI/747, Near Ram Mandir, Cuttack, Odisha-753014 |
| Darbhanga | Mufti Mohalla, Naka No.5, P.O. -Lalbagh, Darbhanga, Bihar-846004 |
| Dehradun | Sahara India Pariwar Near Central Bank Koyal Ghati, Rishikesh Dist-Dehradun, Uttrakhand-249201 |
| Deoria | Jila Panchyat Bhawan, Civil Lines, Deoria, Uttar Pradesh-274001 |
| Fatehpur | Ashoka Lodge, Mohalla Kheldar G.T.Road, Fatehpur, Uttar Pradesh-212601 |
| Gaya | 2nd Floor, J S Market, Tekari Road, Gaya, Bihar-823001 |
| Ghazipur (W) | C/O Ramashankar Prasad, Shahu Market (Main Road), Near Roadways Bus Stand , Shastri Nagar, Jangipur, Ghazipur , Uttar Pradesh Pin- 233305 |
| Gonda | Near Ambedkar Chauraha, Lucknow Road, Gonda, Uttar Pradesh-271002 |
| Gorakhpur | Sahara India Niketan, 2nd Floor, Cinema Road, Gorakhpur, Uttar Pradesh-273001 |
| Hardoi | Canal Road, Hardoi, Uttar Pradesh-241001 |
| Jaipur | 33, Prithviraj Nagar, Maharani Farm, Durgapura, Jaipur, Rajasthan-302018 |
| Kanpur (W) | Sahara India, Region Office 1st Floor, 117/N/98 Kaka Dev, Kanpur Nagar, Uttar Pradesh-208025 |
| Khalilabad | Mehdawal Road, Khalilabad, Sant Kabir Nagar, Uttar Pradesh-272175 |
| Kolkata | Disha Apartment, 470, Purbanchal Main Road, Near Kalikapur Bus Stand, Kolkata, West Bengal-700078 |
| Lucknow (W) | 3rd Floor, Sahara Shopping Centre, Faizabad Road, Indira Nagar, Lucknow,Uttar Pradesh-226024 |
| Etawah | H.No. C/7/A, Awas Vikash Colony, Numaish Chauraha, Etawah, Uttar Pradesh- 206001 |
| Mau | Church Compound Near Ashish Nursing, Ghazipur Road, Mau, Uttar Pradesh-275101 |
| Mumbai | Flat No.110-11, Building No.2A, Apna Ghar Cooperative Society, Opp. Ginger |
| | Hotel Teli Gali, Andheri(East), Mumbai, Suburban, Maharashtra-400069 |
| Muzaffarpur | Above S.B.I. Akharaghat Branch, Akharaghat Road, Muzaffarpur, Bihar-842001 |
| Nalanda | Ranjan Commercial Complex, 2nd Floor Patna Ranchi Road, Bhaisasur, Bihar Sharif, Nalanda, Bihar-803101 |
| New Delhi | WZ1, Phool Bagh, Commercial Building 1st Floor, Tri Nagar, Rampura, Delhi- 110008 |
| Padrauna | Tubewell colony Kasia, Padrauna, Uttar Pradesh-274402 |
| Patna | Sahara India Pariwar, Region Office, Sahara India Vihar 4th Floor, Boring Road Chauraha, Patna, Bihar- 800001 |
| Pharenda | Region Office Pharenda Road, Infront of Kotwali, Mahrajganj, Distt-Mahrajganj, Uttar Pradesh-273303 |
| Pratapgarh(SC/ST) | Laxmi Complex, opp. Distt. Hospital, Kachehari Road, Pratapgarh, Uttar Pradesh-230001 |
| Prayagraj | 25/51 M G Marg, Civil Lines, Allahabad, Prayagraj, Uttar Pradesh-211003 |
| Raipur (W) | Aviral Complex, 1st Floor, Raipura Chowk, Ring Road No 2, Raipur, Chhattisgarh-492013 |
| Ranchi | 2nd Floor Mahabir Complex, I.T.I Road Near Piska more, Post- Hehal Ratu Road, Piska More, Ranchi, Jharkhand- 834005 |
| Samastipur | Bahadurpur W.No. 26, Near Shiv Durga Mandir, Bahadurpur, Samastipur, Bihar-848101 |
| Sambalpur | Vidyut Colony, P.O. Budharaja, Behind Hotel Kaveri, Ainthapali, Distt.- Sambalpur, Odisha- 768004 |
| Shimla (W) | Avadh Palace, Near Clark Hotel, The Mall Road, Shimla, Himachal Pradesh-171001 |
| Siliguri | HMA Building, Near Pani Tanki More (Clock Tower), Nabin Sen Road, Mahakal Pally, Janta Nagar, Siliguri, West Bengal-734001 |
| Sitapur | Opp. Rajasthani Hotel, Dr. B D Kapoor Marg, Arya Nagar, Sitapur, Uttar Pradesh-266001 |
| Siwan | Near Krishna Cinema Hall, Lal Palace, Station Road, Near Union Bank of India, Siwan, Bihar-841226 |
| Sultanpur | Opp. Dist. Hospital, Dharmpal Complex, 1st Floor, Sultanpur, Uttar Pradesh-228001 |
| Tata Nagar | Jugsalai Moonka Honda Showroom, Near Ghora Chowk, PO- Jugsalai, Tatanagar, Jamshedpur, East Singhbhum, Jharkhand-831002 |
| Vaishali | Piyush Hotel, Gandhi Ashram, Near Railway Station, Hajipur, Vaishali, Bihar-844101 |
| Varanasi | Sahara India Kashi Niketan, B 8/90-91, Bara Gambhir Singh, Sonarpura, Varanasi, Uttar Pradesh-221001 |
| Vijayawada (W) | D.No.52-1/1-1/B, 3rd floor, Sri Surya Premier, Veterinary Colony, Gunadala, Vijayawada, Krishna, Andhra pradesh-520008 |

**Note:-**
1. For Contesting the election, candidate must be qualified as per the provisions of the Bye-laws of the Society and the MSCS Act, 2002.
2. Four seats shall be reserved for SC/ST (SC/ST) and Seven seats for Women (W). At the time of filing nomination contestants must bring his/her appropriate documents/certificates for reserved seat.
3. At the time and place of election, members are requested to bring their photo-ID card with them.
4. The list of the eligible members to vote and contest as per the provisions of the MSCS Act 2002, will be published by the Returning Officer and shall be available from 31.01.2024 to 03.02.2024, at all authorized centers and Registered office of the Society. Members may raise objection (if any) during this period between 11:00 a.m. to 03:00 p.m.
5. The Nomination form will be available at the respective Sector Office/Authorised Centre.

**Date:** 29/01/2024
**Place:** Bhopal

For and on behalf of **Saharayn Universal Multipurpose Society Limited**
S/d
Returning Officer

సూర్య
విజయవాడ
బుధవారం
31 జనవరి 2024


# ప్రత్యేక హోదా కోసం ఫిబ్రవరి 2న ఢిల్లీలో షర్మిల ధర్నా

- హాజరుకానున్న రాహుల్ - కాంగ్రెస్ అగ్రనేతలు
- ప్రత్యేక హోదా అంశం ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం
- ఏకంగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేసేందుకు షర్మిల నిర్ణయం
- ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా ప్రకటన



అమరావతి: ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు దగ్గర పడుతున్న టైంలో ఇప్పుడు మరోసారి ప్రత్యేక హోదా తెరపైకి వచ్చింది. అధికార ప్రతిపక్షాలు దీన్ని పెద్దగా పట్టించుకోకపోయినా కాంగ్రెస్ దీన్ని హైలెట్ చేస్తోంది. పదేళ్లుగా ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీతో కుమ్మక్కై అన్ని పార్టీలు పక్కన పెట్టేశాయని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా ప్రత్యేక హోదాను ఇస్తామని అంటున్నారు. ప్రత్యేక హోదాను ప్రజల్లోకి మరోసారి తీసుకెళ్లేందుకు షర్మిల బహిరంగ సభల్లో చెప్పడమే కాకుండా ఇప్పుడు ఏకంగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేయనున్నారు. ఫిబ్రవరి 2న ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద ధర్నా చేయనున్నారు షర్మిల. పదేళ్ల క్రితం ప్రత్యేక హోదా పదేళ్లు ఇస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పిందని ఇది నమ్మక ద్రోహం అని నిరసన చేపట్టనున్నారు. దీనికి కాంగ్రెస్ అధినాయకత్వం నుంచి సీనియర్ లీడర్లు రానున్నారు. ప్రస్తుతం న్యాయ్ యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ కూడా ఈ ధర్నాలో పాల్గొంటారని చెబుతున్నారు.

## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో

# ప్రతి అంశంపై చర్చకు సిద్ధం

- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం! ● హాజరైన విపక్షనేతలు, మంత్రులు ● భారత్ జోడో న్యాయయాత్రపై దాడుల మీద కాంగ్రెస్ నిలదీత
- సీబీఐ, ఈడీలను ప్రభుత్వం దుర్వినియోగంపై మండిపాటు ● నేటి నుంచి ఫిబ్రవరి 9 వరకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

డిల్లీ: జనవరి 31 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాల్లో ప్రతీ అంశాన్ని చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష భేటీలో వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లతో ఈ విషయాన్ని చెప్పినట్లు పేర్కొంది. ప్రభుత్వం తరఫున రక్షణమంత్ర రాజ్నాథ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, మంత్రి అర్జున్రామ్ మేఘవాల్లు హాజరయ్యారు. మల్లికార్జున ఖర్గే తరఫున హాజరైన కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్ర సందర్భంగా అస్సాంలో జరిగిన ఘర్షణను ఈ భేటీలో లేవనెత్తినట్లు చెప్పారు. ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ వంటి నేతలను కేంద్ర దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆరోపించారు.

సీబీఐ, ఈడీలను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. ఈ భేటీలో పాల్గొన్న వివిధ పార్టీల సభ్యులు పలు అంశాలను ప్రస్తావించారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 9 వరకు పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు జరిగే చివరి



సమావేశాలు ఇవే. లోక్సభ ఎన్నికల అనంతరం ఏర్పడే కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతుంది. ప్రతి పార్లమెంటు సమావేశాల ముందు అఖిలపక్ష సమావేశాన్ని కేంద్రం ఏర్పాటుచేయడం సంప్రదాయంగా కొనసాగుతోంది.

## జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డిపై

# నోరు పారేసుకున్న మంత్రి

- కోమటిరెడ్డి తీరును ఖండించిన కేటీఆర్
- జడ్పీ చైర్మన్‌కి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి మంగళవారం జరిగిన సమావేశంలో దుర్మార్గంగా వ్యవహరించిన తీరు పైన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జడ్పీ చైర్మన్ అయిన సందీప్ రెడ్డి పై అధికారం, అహంకారంతో కోమటిరెడ్డి జడ్పీ చైర్మన్ పట్ల వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. అహంకారంతో అడ్డగోలుగా జడ్పీ చైర్మన్ పై దుర్భాషలాడిన మంత్రి కోమటిరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కోమటిరెడ్డి ప్రజలు, ప్రజాప్రతినిధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి పైన నోరు పారేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. మొన్నటికి మొన్న రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టమని తన అహంకారాన్ని బయట పెట్టుకున్న మంత్రి కోమటిరెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ పై అదే నోటి దురుసు చూపించారన్నారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాప్రతినిధులకు కూడా గౌరవం లేకుండా నియంతృత్వ ధోరణిలో పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులపైన కాంగ్రెస్ పార్టీ అరాచకాలను అడ్డుకొని తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ దురహంకారంతో వ్యవహరిస్తే ఊరుకునేది లేదని, బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకునికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా.. జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డితో కేటీఆర్ ఫోన్లో మాట్లాడారు. పార్టీ అంతా సందీప్ రెడ్డికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీలో ఉన్న కిందిస్థాయి కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకి ఎవరికి ఇబ్బంది ఎదురైనా 60 లక్షల మంది కార్యకర్తల బలగం ఉన్న బిఆర్ఎస్ పార్టీ కుటుంబం భరోసాగా నిలబడుతుందని తెలిపారు. కోమటిరెడ్డి అరాచకపు వ్యవహారంలో గట్టిగా నిలబడి, నిలదీసిన సందీప్ రెడ్డిని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎంత దుర్మార్గ పూరిత వ్యవహారాలకు దిగినా, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు అయ్యేదాకా ఇలాగే కొట్లాడుదామని సందీప్ రెడ్డితో కేటీఆర్ అన్నారు.

## మాకు నితీష్ కుమార్

# అవసరం లేదు



**బిహార్ సీఎం యూటర్న్‌పై రాహుల్ రియాక్షన్**

**కులగణనపై ఒత్తిడి వల్లే మరోసారి భాజపాతో పొత్తు అంటూ విమర్శలు**

విపక్ష ఇండియా కూటమిని వీడి, భాజపాతో చేతులు కలిపిన జేడీయూ అధినేత, బిహార్ సీఎం నీతీశ్ కుమార్ ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మాకు నీతీశ్ కుమార్ అవసరం లేదు. ఆయనపై ఒత్తిడి రావడంతో యూటర్న్ తీసుకున్నారు అని భారత్ జోడో న్యాయ యాత్ర లో భాగంగా మొదటిసారి స్పందించారు. నీతీశ్ ఎందుకు విపక్ష కూటమిని వీడారో తెలుసు. బిహార్లో కులగణన చేపట్టాలని మేం ఆయనకు స్పష్టంగా చెప్పాం. దీనిపై కాంగ్రెస్, ఆర్జేడీ ఒత్తిడి తీసుకు వచ్చింది. అందుకు భాజపా భయపడింది. ఆ పార్టీ దీనికి వ్యతిరేకం. నీతీశ్ ఇరుక్కుపోయారు. పారిపోవడానికి భాజపా ఆయనకు దారి చూపించింది. సామాజిక బాధ్యత అందించడం కూటమి బాధ్యత. దానికి నీతీశ్ అవసరం లేదు. కొంచెం ఒత్తిడి వచ్చినా ఆయన యూటర్న్ తీసుకుంటారు అని విమర్శించారు. 2020 శాసనసభ ఎన్నికల తర్వాత నీతీశ్ మూడోసారి బిహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. మహాకూటమి, విపక్ష కూటమిలో కొన్ని విషయాలు నచ్చకపోవడం వల్లే భాజపాతో పొత్తు పెట్టుకున్నట్లు చెప్పారు. మిత్రపక్షాలను మార్చడం ద్వారా బిహార్లో సుదీర్ఘకాలంగా అధికారంలో కొనసాగుతున్న నీతీశ్.. భాజపాకు వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఇండియా కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. అయితే, ఇండియా కూటమి కన్వీనర్గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికైనప్పటినుంచి ఆయన అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే కూటమిని వీడినట్లు తెలుస్తోంది.

## వెస్టిన్ హైదరాబాద్ హైటెక్ సిటీకి

# ప్రతిష్ఠాత్మక లీడ్ గోల్డ్ రేటింగ్



హైదరాబాద్ : చాలెట్ హోటల్స్ లిమిటెడ్ యాజమాన్యంలోని వెస్టిన్ హైదరాబాద్ హైటెక్ సిటీ, యుఎస్జిబిసి లీడ్ ఎ గోల్డ్ రేటింగ్ను పొందినట్లు సగర్వంగా ప్రకటించింది, పర్యావరణ అనుకూల అభివృద్ధి పట్ల దాని నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని ఇది సూచిస్తుంది. ఈ ధృవీకరణ పత్రాన్ని అధికారికంగా జరిగిన కార్యక్రమంలో చాలెట్ హోటల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంజయ్ సేథి మరియు వెస్టిన్ హైదరాబాద్ మైండ్స్పేస్, జనరల్ మేనేజర్ దీప్ప్రీత్ బింద్రాకు ఆగ్నేయాసియా మిడిల్ ఈస్ట్ కోసం జిబిసిఐ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గోపాలకృష్ణన్ పద్మనాభన్ అందించారు. ఈ గుర్తింపు, అధునాతన గ్లోబల్ సస్టైనబిలిటీ ప్రమాణాలను సమర్థించడంలో చాలెట్ హోటల్స్ అంకితభావాన్ని సూచిస్తుంది. చాలెట్ హోటల్స్ ఎండి సీఈఓ సంజయ్ సేథీ మాట్లాడుతూ, వెస్టిన్ హైదరాబాద్ హైటెక్ సిటీతో చాలెట్ హోటల్స్ లిమిటెడ్కి పర్యావరణ స్పృహతో కూడిన ఆతిథ్యంలో ఈ అద్భుతమైన విజయాన్ని పొందామని వెల్లడించేందుకు సంతోషిస్తున్నాము. బాధ్యతాయుతమైన డిజైన్ మరియు నిర్మాణం మా సస్టైనబిలిటీ విలువలలో అంతర్భాగాలు, పర్యావరణం మరియు సమాజంను సానుకూలంగా ప్రభావితం చేస్తాయి.. అని అన్నారు. వెస్టిన్ హైదరాబాద్ మైండ్స్పేస్ జనరల్ మేనేజర్ దీప్ప్రీత్ బింద్రా మాట్లాడుతూ, సస్టైనబుల్ అభివృద్ధి రంగంలో, మా సాధికారత కలిగిన మహిళల బృందం మహోన్నత లక్ష్యం తో ముందుకు సాగుతుంది. ప్రతిష్టాత్మక లీడ్ ఎ గోల్డ్ రేటింగ్తో, మా నిబద్ధత మరింత గా ప్రకాశిస్తుందన్నారు.

## పాక్ మాజీ ప్రధాని

# ఇమ్రాన్ ఖాన్‌కు 10 ఏళ్ల జైలు!

లాహోర్ : పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ కు పదేళ్ల జైలు శిక్ష పడింది. ఆయన సన్నిహితుడు షా మహ్మద్ ఖురేషీకి కూడా శిక్ష పడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులో కోర్టు ఈ శిక్ష ఖరారు చేసింది. తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్కు ట్రయల్ కోర్టు విధించిన శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు ఇటీవల నిలిపివేసింది. అయితే, ఆ వెంటనే సైఫర్ కేసులో ఆయన అరెస్టయ్యారు. ప్రస్తుతం రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఈ కేసులో పాక్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గతేడాది సెప్టెంబర్లో ఇమ్రాన్ ఖాన్, ఖురేషీలపై ఛార్జిషీట్ సమర్పించింది. భద్రతా సమస్యల దృష్ట్యా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ జుల్కర్నైన్ జైల్లోనే ఇటీవల విచారణ చేపట్టారు. తాజాగా వారికి పదేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

**ఏమిటీ సైఫర్ కేసు..?:** అమెరికాలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం మార్చి 2022లో ఓ కీలక అంశాన్ని పాక్కు చేరవేసినట్లు సమాచారం. పీటీఐ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అమెరికా నుంచి ముప్పు పొంచి ఉందన్నది దాని సారాంశం. అదే ఏడాది ఇమ్రాన్ ప్రధానిగా దిగిపోయేముందు నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన విదేశీ కుట్రకు ఆధారం ఇదిగోనంటూ కొన్ని పత్రాలు చేతితో పట్టుకొని చూపించారు. అమెరికాలోని పాక్ ఎంబసీ నుంచి వాటిని సేకరించినట్లు చెప్పారు. దీంతో అఫీషియల్ సీక్రెట్స్ యాక్టును ( ) ఉల్లంఘించారనే అభియోగాలతో ఆయనతోపాటు మాజీ విదేశాంగ మంత్రి షా మహమ్మద్ ఖురేషీలపై కేసు నమోదయ్యింది. ఈ కేసులోనే వీరికి తాజాగా శిక్ష పడింది.



**150 కేసులు:** ఇమ్రాన్ ఖాన్పై 2022 మార్చిలో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ప్రధానమంత్రి పదవిని వీడాల్సి వచ్చింది. అనంతరం ఆయనపై అనేక కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు 150 కేసులు నమోదైనట్లు అంచనా. తాజా తీర్పును ఉన్నత న్యాయస్థానంలో సవాలు చేస్తామని పీటీఐ తెలిపింది. ఫిబ్రవరి 8న ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ కీలక తీర్పు వెలువడటం గమనార్హం.

## బడ్జెట్ సమావేశాలు..

# ఎంపీలందరిపై సస్పెన్షన్ ఎత్తివేత

న్యూఢిల్లీ... పార్లమెంటులో తర్వలో జరగబోయే బడ్జెట్ సమావేశాల దృష్ట్యా.. అందరు ఎంపీలపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పార్లమెంటు శీతకాల సమావేశాల్లో 136 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. జనవరి 31 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ఎంపీలందరూ హాజరుకావాలని పార్లమెంటు వ్యవహారాల శాఖ తెలిపింది. లోకసభ ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ లోక్ సభ ప్రివిలేజ్ కమిటీ జనవరి 11 నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే రాజ్యసభ ఎంపీల సస్పెన్షన్ని రద్దు చేస్తున్నట్లు మంగళవారం జనవరి 30న పార్లమెంటు వ్యవహారాల మంత్రి ప్రల్హాద్ జోషీ తెలిపారు.

## గద్దర్ విగ్రహం ఏర్పాటు

# అనుమతించిన ప్రభుత్వం

**తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానానికి హెచ్ఎండిఏ ఆమోద**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు మంగళవారం ప్రభుత్వం అనుమతించడం జరిగింది. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మాణాన్ని హెచ్ఎండిఏ ఆమోదించింది. అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం నేడిక్కడ ఉత్తర్వులు జారీ చేసింది.

# నియామక పత్రాలలో సర్కారు స్వార్థ చింతన

- తమ హయాంలో ఉద్యోగ భర్తీ ప్రక్రియ పూర్తి ● కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతగా చెప్పకోవడం విడ్డూరం
- ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు మండిపాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం వంట అయినంక గరిటె తిప్పినట్లు ఉందని వైద్యారోగ్య శాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని పత్రికల సాక్షిగా ప్రచారం చేసిన కాంగ్రెస్, దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకే ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామకపత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తున్నదన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు, ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని మంగళవారం నాడు ఇక్కడ ఒక ప్రకటనలో హితవు పలికారు. తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ 1 స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని మా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్ కు శ్రీకారం చుట్టిందని



చెప్పారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్ పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు.

2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందని, దీంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ, స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు.

**ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు?**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం, ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు. చెప్పినట్లుగా ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ 1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3,4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురు చూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

**నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు**

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు.

# జంప్ జలానీలు ఎందరు?

- తెలంగాణలో బీఆర్ఎస్‌కు కొత్త టెన్షన్ ● బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై హస్తం పార్టీ ఫోకస్ ● సీఎం రేవంత్‌తో ఎమ్మెల్యేల భేటీపై గులాబీ వర్గాల్లో గుబులు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారంటూ ప్రచారం

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై హస్తం పార్టీ ఫోకస్ పెట్టిందన్న ప్రచారం నడుస్తోంది. గులాబీ పార్టీపై ఆధిపత్యం చెలాయించాలంటే నియోజకవర్గాల్లోని బలమైన నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు రేవంతడ్డి స్వయంగా పావులు కదుపుతున్నారా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్కు కొత్త టెన్షన్ మొదలైంది. ఓవైపు సీఎం రేవంతడ్డి గులాబీ పార్టీపై రాజకీయంగా తీవ్ర విమర్శలు చేస్తుండటం మరోవైపు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు తరచూ ముఖ్యమంత్రితో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారుతోంది. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్ కూడా రేవంతడ్డితో ప్రత్యేకంగా భేటీ కావడం గులాబీ వర్గాల్లో గుబులు రేవుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు దఫాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా మారింది. అయితే 2014, 2018 ఎన్నికల తర్వాత గులాబీ పార్టీ అనుసరించిన విధానాలనే ప్రస్తుతం సీఎం రేవంతడ్డి కూడా అనుసరిస్తారా అన్న చర్చ సాగుతోంది. కొద్ది రోజుల క్రితం మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంతడ్డిని కలుసుకున్నారు. అయితే.. వారంతా కాంగ్రెస్లో చేరుతారన్న చర్చ జోరందుకోవడంతో.. కేవలం నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చించేందుకే కలిశామని వివరణ ఇచ్చుకున్నారు. అంతకుముందే మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ ఓ కార్యక్రమంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ స్వామిగౌడ్తో పాటు ప్రకాశ్గౌడ్ ఇంటికి కూడా వెళ్లి భేటీ అయ్యారు. దీంతో వారిద్దరూ కాంగ్రెస్లో చేరుతారనే ప్రచారం జరిగింది. రేవంత్ రెడ్డిని ఇటీవలే మరో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. మాణిక్ రావు (జహీరాబాద్), సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), కొత్త ప్రభాకర్ రెడ్డి (దుబ్బాక), గూడెం మహిపాల్ రెడ్డి (పఠాన్ చెరు) ఇటీవల రేవంత్ రెడ్డితో చర్చించారు. మెదక్ జిల్లాకు సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. లోక్సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జంప్ అవుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని బలపర్చేలా ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండజుల క్రితం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సైతం సీఎం రేవంతడ్డితో భేటీ అయ్యారు. ఎన్నికల ముందే ఆయన పార్టీ మారుతారన్న ప్రచారం జరిగినా.. అది సాధ్యం కాలేదు. తాజా భేటీతో కృష్ణారెడ్డి హస్తం పార్టీలో చేరిపోనున్నారనే వార్తలకు బలం చేకూరింది. ఇదిలా ఉండగా.. ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్ సీఎం రేవంతడ్డిని కలిశారు. దాదాపు 45 నిమిషాల పాటు ఆయనతో ఏకాంతంగా చర్చించినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రకాశ్గౌడ్ కూడా నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి మాత్రమే సీఎంను కలిశానని.. పార్టీ మారే ఆలోచన తనకు లేదని ప్రకటించారు.

## కాంగ్రెస్‌తో బిజెపి కుమ్మక్కై ఓడించారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి లు ఏకమై బి ఆర్ యస్ ను ఓడించారని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. బి ఆర్ యస్ కూటమిలో తెలంగాణా ప్రజల భాగస్వామ్యం ఎంత మాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన మేడ్చల్ నియోజకవర్గ బి ఆర్ యస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఒకటి నుండి రెండు శాతం ఓట్లు కాంగ్రెస్ కు పడేలా మోడీ సర్కార్ నిర్ణయాలు తీసుకున్న ఫలితంగానే ఓడి పోయామన్నారు.క్షేత్ర స్థాయిలో ఎటువంటి పరిశీలన జరప కుండానే డిల్లీలో కూర్చుని కాళేశ్వరం మీద ఎన్నికలకు రెండు రోజుల ముందట విడుదల చేసిన నివేదికనే ఇందుకు తార్కాణమన్నారు.అప్పటికి ఇప్పటికి తెలంగాణా ప్రజలు గులాబీ బాస్ కేసీఆర్ వెంటే ఉన్నారని ఆయన తేల్చిచెప్పారు. కేసులకు,దాడులకు గులాబీ శ్రేణులు భయపడరని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ అరాచకాల పై గులాబీ దండు తిరగబడితే పాలక కాంగ్రెస్ పక్షం పత్తా దొరకదని ఆయన హెచ్చరించారు. అదే జరిగితే కాంగ్రెస్ పాలకులు ఢిల్లీలో తల దాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు.దాడులతో రెచ్చిపోతే ఉపేక్షించేది లేదని దాడులు చేసిన వారి భరతం పడతామని ఆయన హెచ్చరించారు. మొన్న సూర్యాపేట, నిన్న భోనగిరి జడ్ పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ల ఉదంతాలను ఆయన వివరించారు.అదికారం ఉంది కదా అని అహంకారంతో ప్రవర్తిస్తే తెలంగాణా సమాజం ఉపేక్షించబోదని ఆయన కాంగ్రెస్ పాలకులకు ఉపదేశించారు. నిజాం నవాబులను తరిమిన గడ్డ ఇదని అంతకంటే కాంగ్రెస్ పాలకులు ఎక్కువ కాదని ఆయన ఎద్దేవాచేశారు. కొందరు రండలు కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఈ ఉడుత ఉవులకు, కుక్కల అరువులకు గులాబీ శ్రేణులు దడవారన్నారు.మీరు ఆంధ్రా బాస్ ల వద్ద మొకరిల్లిన రోజునే మెడలు వంచి తెలంగాణా సాధించిన నేత కేసీఆర్ అని అటువంటి నేత సారథ్యంలో పని చేసిన గులాబీ దండును ఎవరూ ఏమీ చెయ్యలేరన్నారు.ఆ మాటకు వస్తే తెలంగాణా మాదని ఎంత మాత్రం మీది కాదని ఆయన అన్నారు.కేసీఆర్ సాధించిన రాష్ట్రంలోముఖ్యమంత్ర, మంత్రి పదవులతో పాటు టీపీసీసీ, టి బిజెపి ఇతర పార్టీలకు సారథ్యం వహిస్తున్నారు అంటే అది కేసీఆర్ భిక్ష మాత్రమే నని ఆయన అన్నారు.పైసలున్నా కాంగ్రెస్ పాలకులకు పాలన చేత కాదని ఆయన దుయ్యబట్టారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో ఎదిగిన వారికి మాత్రమే పాలనానుభవం ఉంటుందన్నారు. ఇదేనా తెలంగాణా సమాజం కోరుకున్న మార్పు అంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఎద్దేవాచేశారు.

# ఎమ్మెల్యే ఏలూరిపై దాడికి కుట్ర?



స్థానికులతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

- మైనింగ్ అధికారులతో వైకాపా రౌడీలు
- టిడిపి వర్గీయులే లక్ష్యంగా తనిఖీలు
- నెంబర్ ప్లేట్లు లేని వాహనాల్లో రాక
- అనుమానించి తనిఖీ చేసిన స్థానికులు
- కారుల్లో కారం, మారణాయుధాలు
- మైనింగ్ తనిఖీల్లో ప్రైవేటు వ్యక్తుల రాకపై కలకలం
- వైకాపా పెద్దల కక్షసాధింపు అంటున్న జిల్లా వాసులు
- కక్ష సాధిస్తే కోర్టుల్లో నిలుచోవాల్సి వస్తుందని హెచ్చరించిన ఎమ్మెల్యే ఏలూరి
- దొంగ ఓట్ల బండారం బయట పెట్టినందుకే ఏలూరిపై సిఎం జగన్ దాడి: వర్ల రామయ్య

సూర్యప్రతినిధి, ఒంగోలు: వైసిపి రౌడీయిజం పరా కాష్టకు చేరింది.. అధికారులతో కలసి వైకాపా రౌడీమూకలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.. వైకాపా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని క్వారీలలో తనిఖీల పేరిట నెంబరు ప్లేట్లు లేని వాహనాల్లో రౌడీమూక చేరుకొని కారం, మారణాయుధాలతో కుట్రలకు పాల్పడుతున్న సంఘటన బట్టబయలైంది.. మైనింగ్ అధికారుల చాటున అసలు అధికారులు ఎవరో తెలిసిన పరిస్థితిలో వైకాపా రౌడీలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై కుట్రకు పాల్పడిన సంఘటన ఉమ్మడి ప్రకాశంలో తీవ్ర కలకలాన్ని రేపుతుంది. వివరాల్లోకి వెళితే...

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వ్యాపారులపై గత కొన్ని రోజులుగా వైకాపా పెద్దల ఆదేశాలతో దాడులకు పాల్పడుతున్న అధికారులు మంగళవారం ఏకంగా వైకాపా రౌడీలను వెంటబెట్టుకొని గ్రానైట్ ప్యాక్టరీలలో కారం, మారణాయుధాలతో నెంబర్ ప్లేట్‌లేని వాహనాల్లో రావడం కలకలంరేపుతుంది. ఎమ్మెల్యే సాంబశివరావుపై గత నాలుగు రోజులుగా ఏపిడిఆర్ఐ అధికారులు తనిఖీలు జరిగి తీవ్ర ఒత్తిడ్లకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై వైసీపీ వేధింపుల పర్వంలో భాగంగా మార్టూరులో గ్రానైట్ పరిశ్రమలపై మైనింగ్ అధికారుల దాడులు చేశారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు తమ శాఖకు ఏ మాత్రం సబంధంలేని వ్యక్తులను దాడులు చేసే ప్రదేశానికి తీసుకొని వచ్చారు. వారి వాహనాలకు నెంబర్లు ప్లేట్లు లేకపోవడంతో అనుమానంతో వాహనాలు పరిశీలించగా అందులో కారం, కొన్ని వస్తువులు ఉండటంతో స్థానికులు అవాక్కు అవుతున్నారు.

మైనింగ్ అధికారులు తనిఖీలు చేసేందుకు కారం ఎందుకు తెచ్చారని వారిని నిలదీశారు. వచ్చిన వారు విశాఖపట్నంకుచెందిన వారుగా చెబుతున్నారు. అయితే మైనింగ్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే సాంబశివరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఇతర జిల్లాల అధికారులు రావడంపై ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం చేశారు. వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపులు సరికాదు ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అందరికీ ఒకే న్యాయం

ఉండాలని అధికారులు తీరు సరిగా లేదని హెచ్చరించారు. ఉన్నతాధికారులు చెప్పారని వేధింపులకు గురి చేస్తారా అంటూ ప్రశ్నించారు. అన్ని పరిశ్రమలపై దాడులు చేయకుండా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై దాడులు చేయడంలో ఆంతర్యం ఏమిటి అని నిలదీయగా ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నలకు అధికారుల నోరు మెదపలేదు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యంలో మంచిదికాదని ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తే న్యాయస్థానంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**ఏలూరిపై తప్పుడు కేసు పెట్టి వేధిస్తున్నారు-టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

పోలీస్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ కలిసి ఏలూరి సాంబశివరావుపై తప్పుడు కేసు రిజిష్టర్ చేసి వేధిస్తున్నారని లిటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ (డీఆర్ఐ) ద్వారా రాజకీయ ప్రత్యర్థుల కంపెనీలపై జగన్ అండ్ కో దాడులు చేయించి కోట్లు దోచుకుంటున్నారు. అధికారికంగా కోట్లు దోచుకోవడానికి, సొంత ఖజానా నింపుకోవడానికే జగన్ కొత్త విధానాలు అవలంబిస్తున్నారు అన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంటుకు చెందిన రాజేశ్వర్ రెడ్డి అనే బంధువును జగన్ డీఆర్ఐ స్పెషల్ కమిషనర్ గా నియమించుకున్నారు. పాత పుస్తకంలో ఎవరో ఏదో రాశారని, దాన్ని ఎన్నికల్లో డబ్బులు పంచినట్లుగా చిత్రీకరించి ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసు నమోదు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. దొంగ ఓట్ల భాగోతం బయట పెట్టినందుకు ఏలూరి సాంబశివరావుపై జగన్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు అన్నారు. ఏలూరి లక్ష్యంగాజరుగుతున్న క్షక్షసాధింపుపై రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరి ఈ విషయంలో సమాధానం చెప్పగలరా?, రాజేశ్వర్ రెడ్డి కమిషనర్‌గా డీఆర్ఐ చర్యలపై ఎందుకు పై అధికారులు మాట్లాడటంలేదు అని నిలదీశారు.

**ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసు కక్ష సాధింపు కాదా?**

జగన్ చెబితేనా ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసు బనాయించారు. ఐదేళ్ల క్రితం ఎన్నికలప్పుడు ఆయనకు సంబంధం లేని, ఆయన ఎప్పుడో వదిలేసిన కంపెనీ.. ఆటోలకు 50 వేలు, బస్ ఛార్జీలు 50 వేలు, సాధారణ ఖర్చులు 50 వేలు అని రెండున్నర లక్షల రూపాయల ఎలక్షన్ ఖర్చు అని రాసి పెట్టుకుంటే ఆ స్లిప్పు పట్టుకొని తాజాగా ఎస్పీకి ఫిర్యాదు చేస్తారా? ఎలక్షన్ లో డబ్బు పంచాడని రాజేశ్వర్ రెడ్డి ఒక నిర్ధారణకు వచ్చి లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారు అని వర్ల రామయ్య అన్నారు.

**దొంగ ఓట్ల బండారం బయట పెట్టినందుకే ఏలూరిపై దాడి**

జగన్ దొంగ ఓట్ల బండారం అంతా ఏలూరి సాంబశివారెడ్డి బయట పెట్టాడు, అతన్ని వదలొద్దని జగన్ రాజేశ్వర్ రెడ్డికి చెబితేనే ఏలూరి సాంబశివారెడ్డిపై దాడి చేశారు. ఏలూరి సాంబశివారెడ్డి వద్ద దొరికిన స్లిప్పుకి ఎలక్షన్ క్యాంపెయిన్ కి కనెక్ట్ చేసి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలనుకుంటే ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయాలిగానీ, , ఎస్పీకి ఫిర్యాదు చేయడమేంటి? ఎస్పీ కోర్టులో పిటిషన్ వేశారు. కోర్టు విచారణకు పర్మిషన్ ఇచ్చింది. దాన్ని రాద్ధాంతం చేస్తున్నారు అని వర్ల అన్నారు.



అధికారుల వాహనాల్లో కారం, మారణాయుధాలు

### ప్రకృతి వ్యవసాయం
## ప్రపంచ సవాళ్ళకు సమాధానం


**ప్రపంచ బ్యాంక్ సీనియర్ సలహాదారులు నలిన్ కిశోర్**

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ లో అమలవుతున్న ప్రకృఎతి వ్యవసాయ విధానం ఇసుక నేలలు, బీడు భూములను సారవంతం చేసి గ్రామీణ వలస లను తగ్గించడమే గాకుండా ప్రపంచ సవాలుగా నిలిచిన వాతావరణ మార్పు యాజమాన్యానికి కూడా దోహదం చేస్తుందని ప్రపంచ బ్యాంక్ సీనియర్ సలహాదారులు నలిన్ కిశోర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రకృఎతి వ్యవసాయ పనులను పరిశీలించడానికి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధి బృఎందం రెండవ రోజు మంగళవారం కూడేరు మండలం లోని చోళ సముద్రం గ్రామంలోని ప్రకృఎతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించింది. అనంతరం చోళ సముద్రం గ్రామంలోని ఆర్బీకే (రైతు భరోసా కేంద్రం) లో రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రకృఎతి వ్యవసాయ కార్యక్రమ అమలులో మహిళా సంఘాల పాత్రను అడిగి తెలుసుకు న్నారు. రైతులు, మహిళలతో మాట్లాడి ప్రకృఎతి వ్యవసాయ అనుభవాలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. షార్జా రాజ కుటుంబానికి చెందిన షేఖ్ మాజీద్ అల ఖ్అస్సీమి , ఇటలీ కి చెందిన ఫ్యూచర్ ఎకానమీ ఫోరం వ్యవస్థాపక అద్యక్షులు వాల్టర్ లింక్ తో పాటు షేఖ్ మాజీద్ అసోసియేట్ యాజెన్ అల్ కొద్మనితో పాటు అమెరికాకు చెందిన ప్రపంచ బ్యాంక్ సీనియర్ సలహాదారులు నలిన్ కిశోర్, అశోక్ వైష్ , దేశ్ దీప్ సహదేవ్, రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మానాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 ఏళ్లపాటు గ్రామీణాభివృఎద్ధి, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ బ్యాంక్ తో ప్రత్యక్షంగా కలిసి పనిచేసిన నలిన్ కిశోర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో జరుగుతున్న ప్రకృఎతి వ్యవసాయ విధానాలు రైతుల ఆర్థిక అభివృఎద్ధి కోసమే గాకుండా అనేక ప్రయోజనాలను దృఎష్టిలో ఉంచుకుని చేస్తున్న నూతన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకొన్నాయని, రసాయనాలు వాడకుండానే రైతులు నష్టపోకుండా బయో డైవర్శిటీ పద్ధతిలో ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తన అభిప్రాయాలను రైతులతో పంచుకొన్నారు. తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందే ఈ విధానం గ్రామీణ ప్రాంతాల వలసలను అరికట్టడమే గాకుండా యువత కూడా వ్యవసాయ రంగంలో అడుగిడే అవకాశాలు కనిపిస్తున్నాయని కొనియాడారు.

జీవ ఎరువులతో పంటలు పండించడం వల్ల నేలలో కర్బన స్థిరీకరణ జరిగి క్లైమేట్ చేంజ్ కు సహకరిస్తుందని అన్నారు. ఈ ప్రతినిధి బృఎందం తమ రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం తొలుత శంకరయ్య పొలం సందర్శించారు. చీనీ ప్రధాన పంటగా నడువుతున్న ఏ గ్రేడ్ మోడల్, ఏ టీ ఎం మోడల్ లను సంద ర్శించారు. శంకరయ్య పొలంలో ప్రకృఎతి వ్యవసాయ విధానంలో రెండున్నర ఏళ్లకే చీనీ పంట ఉత్పత్తి చేయడం పట్ల విదేశీ బృఎందం ప్రశంసలు కురిపించింది. రసాయన వ్యవసాయంలో 5 ఏళ్ళకు వచ్చే పంట దశ ప్రకృఎతి వ్యవసాయ పద్ధతిలో రెండున్నర ఏళ్లకే రావడం ఈ బృఎందాన్ని అబ్బురపరిచింది. అనంతరం రామభీమప్ప మరియు పెన్నా ఓబులేసు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడి ప్రకృఎతి వ్యవసాయ ప్రోటోకాల్స్ ను పరిశీలించారు. పెన్నా ఓబులేసు తన 8 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆపిల్ తో పాటు అనేక రకాల పండ్ల మొక్కలు, ఆకుకూరలు, కూరగాయలు పండిస్తూ అధిక లాభాలను పొందడం పట్ల బృఎంద సభ్యులు రైతును అభినందించారు. విదేశీ బృఎంద పర్యటన కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ,థి మాటిక్ లీడ్ కే సురేష్, ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృఎతి వ్యవసాయ (ఏపీసీఎన్ఎఫ్) ప్రాజెక్టు ఏ ఓ కృఎష్ణ చైతన్య, స్టేట్ రిసోర్స్ పర్సన్ నరేంద్ర, ఎన్ ఎఫ్ ఏ భానుమతి, సిబ్బంది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కుల గణనను వ్యతిరేకిస్తే చరిత్ర హీనులవుతారు

**ఏపీ స్టేట్ బీసీ కమిషన్ నెంబర్ డాక్టర్ ఎన్ మారేష్**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : బీసీల కుల గణనను వ్యతిరేకిస్తే చరిత్ర హీనులవుతారని ఏపీ స్టేట్ బీసీ కమిషన్ నెంబర్ డాక్టర్ ఎన్ మారేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మహా యజ్ఞం లాగా కుల గణన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. బీసీ లందరూ కూడా ఒక సువర్ణ అవకాశంగా భావించి తప్పనిసరిగా తమ కులాల వివరాలను నమోదు చేసుకోవాలని రాష్ట్ర ములో ఉన్న 139 బీసీ కులాలకు అప్పీల్ చేస్తున్నామన్నారు. దాదావు 92 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూర దృఎష్టితో కులగణన ప్రక్రియ చేపట్టడం చారిత్రాత్మకమైన ఘట్టమని, దీనిని బీసీ జాతి ఉపయోగించుకోవాలని కోరారు. బీసీల కుల గణన వ్యతిరేకించేవారు చరిత్రలో హీనులుగా మిగిలిపోతారని, వీరిని బీసీ సమాజం బీసీ వ్యతిరేకులుగా గుర్తిస్తుందన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు బీసీల లెక్కలు తీయటానికి భయపడితే నేటి ముఖ్యమంత్రి బీసీల పక్షపాతిగా బీసీలకు రాజ్యాధికారంలో రాష్ట్ర సంపదలో వాటా ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో నేడు కుల గణన ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలు ప్రశంసించిన సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ ద్వారా పూర్తి పారదర్శకత చిత్తశుద్ధితో కులగణన ప్రక్రియ మహా యజ్ఞం లా కొనసాగుతుందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలాన్ని బీసీలు స్వర్ణ యుగముగా భావిస్తున్నారని, భారతదేశం మొత్తంలో ఎక్కడా కూడా బీసీలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని బీసీలు ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రాల్లో కూడా బీసీలకు ఎన్ని సంక్షేమ పథకాలు లేవని అన్నారు.

# హిట్ అండ్ రన్ రద్దు చేయాలి

**కొప్పుల రాజు ను కోరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జయహో రథసారథి డ్రైవర్స్ అసోసియేషన్**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి భారతీయ న్యాయ సంహిత 106.2. హిట్ అండ్ రన్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జయహో రథసారథి డ్రైవర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు వాసు యేటేటి, ట్రెజరర్ కిషోర్, గద్దల శ్రీను, నాగ రాజు, ఉపేంద్ర, కాజా, శేష సతీష్, సహదేవరావు, దుర్గా రావు, సాయి, బీముడు, మధు తదితరులు వినతిపత్రం అందించారు. డ్రైవర్ల సంక్షేమం కొరకు ప్రభుత్వం చర్య తీసుకుని డ్రైవర్ల సంక్షేమ బోర్డు డ్రైవర్ల కమీషన్ ఏర్పాటు చేయాలి. డ్రైవర్లను గుర్తించి డ్రైవర్ల దినోత్సవం ఏర్పాటు చేయాలి. భారీ వాహన కొనుగోలు నుండి 1శాతం డ్రైవర్ల సంక్షేమ నిధికి జమ చేసే విధానం ప్రభుత్వం తీసుకురావాలి. ఈ నిధి నుండి డ్రైవర్లకు సంక్షేమం కోసమే, పెన్షన్ రూపంలో అందించాలి. లైసెన్స్ ఆధారంగా బ్రతుకుతున్న ప్రతి డ్రైవర్ కుటుంబానికి ప్రత్యేక హెల్త్ కార్డు అందజేయాలి. దేశ వ్యాప్తంగా ఎక్కడైనా ప్రమాదం జరిగి డ్రైవర్ పై కేసు నమోదు అయితే ఆ కేసును డ్రైవర్ పరిధిలో గల జిల్లా న్యాయ స్థానానికి తరలించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. 50 సంవత్సరాలు వయసు దాటిన ప్రతి డ్రైవర్ కున్ 5 వేల రూపాయలు ప్రత్యేక పెన్షన్ ప్రభుత్వం అందజేయాలి. డ్రైవర్స్ కాలనీలు వునరుద్ధరణ చేయాలి. యాక్సిడెంట్ నిమిత్తం ఒక కుటుంబానికి న్యాయం చేయటం కొరకు డ్రైవర్ లైసెన్స్ 6 నెలలు రద్దు చేస్తే ఆ డ్రైవర్ కుటుంబం ఎలా బ్రతకాలి. దీనికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించి ఆ కుటుంబానికి పోషణ నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలి. హెవీ లైసెన్స్ పొందిన ప్రతి డ్రైవర్ కు 20 లక్షల రూపాయల ప్రమాద బీమా ఏర్పాటు చేయాలి. తద్వారా ప్రమాదానికి గురై, అంగవైకల్యమునకు గురైన, మరణించిన డ్రైవర్ కుటుంబానికి తక్షణ ఎక్స్ గ్రేషియా 20 లక్షల రూపాయలు అందించాలి.

రాష్ట్ర రహదారుల వెంబడి పార్కింగ్లలో ప్రభుత్వ ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుచేసి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి. త్రాగు నీరు, మరుగుదొడ్లు విశ్రాంతి వసతి, భద్రత కల్పించాలి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్థంభమైనటువంటి రవాణా ట్రాన్స్పోర్టు డ్రైవర్లపట్ల ఎవరైనా దౌర్జన్యంగా ప్రవర్తించినా, చేయి చేసుకున్న వారిపై పోలీసువారు కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. కనీస సెక్యూరిటీ నిబంధనలు లేకుండా కంపెనీలు కంప్యూటర్ మేధాశక్తితో భారీవాహనాలు తయారు చేస్తున్నాయి. దాని కారణంగా ఆ వాహనాలు తరలిస్తున్న డ్రైవర్ల ప్రాణాలకు కనీస సెక్యూరిటీ లేకుండా పోతుంది. కావున ప్రభుత్వం చర్య తీసుకొని వాహనాల సెక్యూటీ రేటింగ్ పెంచి డ్రైవర్లకు రక్షణ కల్పించే ఏర్పాటు చేయాలని జయహా రథ సారథి డ్రైవర్స్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తిని చేసింది.

### దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా
# ఎన్నికలు నిర్వహిస్తాం

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**



వెలగపూడి సచివాలయం, సూర్య ప్రధాన ప్రతినిధి : 2024 సార్వత్రిక ఎన్నికలు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. దివ్యాంగులు అందరికీ ఓటు హక్కు ఉండాలి, వారు సానుకూల వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని వసతులు ఉండాలి అనే నినాదంతో ఎన్నికల కమిషన్ పని చేస్తోందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్దా ర్యాంపులు ఏర్పాటు చేసే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్నారు. 'హోమ్ ఓటింగ్' కార్యక్రమం ద్వారా దివ్యాంగులు కోరితే ఇంటివద్దే ఓటు నమోదు చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే వికలాంగులు బీఎల్ఓ ద్వారా ఆర్వోకు ఫార్మ్ 12 డి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ మంది వికలాంగులు ఉన్న పోలింగ్ స్టేషన్లలో రెడ్ క్రాస్, ఎన్.ఎస్.ఎస్, ఎన్సీసీ వంటి సంస్థల నుంచి ఎంపిక చేసిన వ్యక్తులను వాలంటీర్లుగా నియమించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. దివ్యాంగ ఉద్యోగులు, నిండు గర్భిణీ/బాలింత ఉద్యోగులకు ఎన్నికల విధులనుంచి మినహాయింపు ఇవ్వనున్నామన్నారు. అందుకు తగ్గట్టుగానే ఉద్యోగుల సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలను కోరామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా మంగళవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో 'అందరికీ అందుబాటులో ఎన్నికలు' రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడంలో దివ్యాంగులు ఎదుర్కున్న సమస్యలు, వాటికి పరిష్కారాలను సూచించాలని దివ్యాంగ సంఘాల ప్రతినిథులను కోరారు. వారి అభ్యర్థన మేరకు జిల్లా స్థాయి, నియోజక వర్గ స్థాయి 'అందరికీ అందుబాటులో ఎన్నికలు ' కమిటీలలో దివ్యాంగ సంస్థలు, ప్రతినిథులను భాగస్వామ్యం చేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. నిబంధనల మేరకు వారి సూచనలు అమలు చేసే అవకాశం పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనవు ప్రధాన ఎన్నికల అధికారి ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, కమిటీ నోడల్ ఆఫీసర్ మల్లిబాబు, రాష్ట్ర అంధ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్ర బాబు, రాష్ట్ర బధిర సంఘం జెనరల్ సెక్రెటరీ శశి కుమార్, రోడ్లు భవనాల శాఖ అడిషనల్ సెక్రెటరీ బి.నరసింహా రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ సెక్రెటరీ మురళి కృఎష్ణ, స్త్రీ,శిశు, దివ్యాంగ వయోవృఎద్ధుల శాఖ అసిస్టెంట్ సెక్రెటరీ విజయలక్ష్మి, పాఠశాల విద్య అడిషనల్ సెక్రెటరీ ఎం.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### అరాచక శక్తులకు కొమ్ము కాస్తున్న
## డిఎస్పీపై చర్యలు తీసుకోవాలి

**ఐహెచ్‌అర్‌ఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సివిల్ రైట్స్ చైర్మన్ కరణం తిరుపతి నాయుడు**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : అరాచక శక్తులు, గుండాలు కొమ్ము కాస్తున్న టెక్కలి డిఎస్పీ బాలచంద్ర రెడ్డి పై చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సివిల్ రైట్స్ చైర్మన్ కరణం తిరుపతి నాయుడు డిమాండ్ చేసారు. శ్రీకాకుళం జిల్లా హిరమండలం రుగడ దేవాలయం పరిధిలో యున్న యమ్. అవిలింగి గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి హక్కు అనుభవంలో ఉన్న కొండ ఆదివాసి గిరిజనులు రాహుల్ పెగైరా తాలూకా భూమిపై కన్నువేసి, ఆక్రమించడానికి దౌర్జన్యం చేసిన పదాల రఘు వగైరా గుండాలపై యస్.పి. అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తిరుపతి నాయుడు డిమాండ్ చేశారు. కొండ ఆదివాళి గిరిజనులకు భద్రత కల్పించాలని కోరారు. గత 20 సంవత్సరాల నుండి వారి హక్కు అనుభములో వున్న భూమిని రెవిన్యూ అధికారులు, రెవిన్యూ రికార్డులను తారుమారు చేసి అధిక మొత్తములో లంచం తీసుకొని గత మూడు సంవత్సరములు క్రింద అప్పటి హిరమండల రెవిన్యూ తహశీల్దారు పాసు పుస్తకములు పదాల రఘు అనే అసామికి మంజూరు చేయడం వెనక పెద్ద కుట్ర ఉన్నదన్నారు.

**విజయవాడ నగర పాలక సంస్థ**

**'E' Procurement Notice No.49/VMC/CDB/2023-24, Dt.30-01-2024**

CC Road 5th Line Yerra katta jn to Lotus land mark in Circle-I area(Total 1 work)-Est. Amount 60.00 Lakhs

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d- For COMMISSIONER

# మతిపోగొడుతున్న మృణాల్

# రియల్ ఇన్‌సిడెంట్స్ ఆధారమే ఈ కథ

కలర్ ఫొటో, రైటర్ పద్మభూషణ్ సినిమాలతో యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు సుహాస్. కంటెంట్ ఓరియెంటెడ్‌గా వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు దక్కించుకున్నారు. సుహాస్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు ఫిబ్రవరి 2వ తేదీ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు దుశ్యంత్



కటికినేని రూపొందించారు.

ఇవాళ జరిగిన ఇంటర్వ్యూలో అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ హైలైట్స్ చెప్పారు హీరో సుహాస్. గతేడాది ఫిబ్రవరిలో రైటర్ పద్మభూషణ్ రిలీజై మంచి సక్సెస్ అందుకుంది. ఈ ఫిబ్రవరికి అంబాజీపేట మ్యారేజి బ్యాండు థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమా కూడా విజయం సాధిస్తుందనే నమ్ముతున్నాం. ఈ మధ్యే బాబు పుట్టాడు. మంచి జరుగుతుందనే అనిపిస్తోంది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు ఎక్కువ రోజులు ప్రిపేర్ అయ్యాం. బ్యాండ్ కొట్టడం నేర్చుకున్నా. కథలో బాగా కనెక్ట్ అవ్వాలని అనుకున్న సీన్స్ ప్రాక్టీస్ చేశాం. రెండు సార్లు గుండు గీయించుకున్నా. అలా రెండేళ్ల పాటు ఈ ప్రాజెక్ట్ ను నమ్మి కష్టపడ్డాం. మా నమ్మకం, రెండేళ్ల కష్టం సక్సెస్ రూపంలో మంచి ఫలితాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం. అమలాపురం, అంబాజీపేటలో షూటింగ్ చేశాం. నాకు అక్కడి వాతావరణం, స్లాంగ్ గురించి తెలుసు. ఆ ఏరియాల్లో నాకు ఫ్రెండ్స్ ఉన్నారు. టైమ్ దొరికితే ఫ్రెండ్స్‌తో అక్కడి ఏరియాలకు వెళ్తుంటాను. దుశ్యంత్ రాసిన కథ నన్ను కదిలించింది. అప్పుడు లాక్ డౌన్ టైమ్ కాబట్టి చాలాసార్లు స్క్రిప్ట్ చదువుకుని ఏ పాయింట్స్ బాగున్నాయో డిస్కస్ చేసేవాళ్లం. గుండు చేయించుకోవాలి అంటే కథ మీద నమ్మకంతో ఓకే అన్నాను. మా టీమ్ అంతా స్క్రిప్ట్ మీద నమ్మకంతో వర్క్ చేశాం. ఈ కథలో జరిగిన ఇన్సిడెంట్స్ నేను రియల్ లైఫ్ లో చూడలేదు గానీ మా డైరెక్టర్ చూసిన సంఘటనలు కథలో సగం వరకు ఉంటాయి. తను చూసినవి, తనకు లైఫ్‌లో జరిగిన కొన్ని సందర్భాల స్ఫూర్తి ఈ కథలో ఉంది. మిగతాది సినిమాటిక్ లిబర్టీ తీసుకుని చేశాడు. అంబాజీపేట మ్యారేజి బ్యాం డు 2007లో జరిగే కథ. ఈ సినిమా కథ ఇంట ర్వెల్ ఇరవై నిమిషాల ముందు వరకు సరదాగా సాగుతుంది. అక్కడి నుంచి ఒక హైలోకి వెళ్తుంది. ఇంటర్వెల్ వరకు చూశాక సినిమా బాగా చేశారని ఫీల్ అవుతారు. ఆ తర్వా త మూవీ ఎమోషనల్‌గా ఫీల్‌తో సాగుతుంది. ఇప్పటిదాకా నేను చేసిన సిని మాలు సరదాగా సాగు తుంటాయి. కలర్ ఫోటోలో ఎమోషన్ కూడా ఉంటుంది. కానీ ఈ సినిమాలో హై ఎమోషన్ ఉంటుంది. రేపు సినిమా చూశాక ఇంత ఎమోషనల్‌గా ఎలా నటించారని మీరే అడుగుతారు. నేను షార్ట్ ఫిలింస్ లో నటిస్తున్నప్పటి నుంచి డైరెక్టర్ దుశ్యంత్ తెలుసు. డియర్ కామ్రేడ్, ఉమామహేశ్వర ఉగ్రరూప స్య మూవీస్ కు అసిస్టెంట్ డైరెక్టర్ గా తను వర్క్ చేశాడు.



హీరోయిన్ అంటే ఒక్కోక్కరు ఒక్కో స్టైల్లో ఉంటారు. కొందరు పాష్గా ఉంటే... మరికొందరు ట్రెడిషనల్గా ఉంటారు. ఇంకొందరు ఎలా ఉన్నా కూడా హాట్గా కనిపిస్తుంటారు. కొంతమంది తమ అందంతో గుర్తింపు పొందితే మరికొందరు తమ పెర్ఫార్మెన్స్తో గుర్తింపుని తెచ్చుకుంటారు. ఇవన్నీ మిక్సడ్ లక్షణాలు మిక్స్ అయిన హీరోయిన్లు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. ఇక అలాంటివారిలో బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ ఈ కోవకే చెందుతుంది. సీతారామం, హాయ్ నాన్న సినిమాల్లో ఆమె ఎంత అందంగా కనిపించిందో తెలిసిందే. అసలు ట్రెడిషనల్ లుక్లో సూపర్బా అనిపించింది. ఆ సినిమాల్లో ఆమె పర్ఫామెన్స్ కూడా అదే రేంజ్లో ఉంది. అలాగు ఇటు బాలీవుడ్ విషయానికి వస్తే ఆమె నటించిన కొన్ని సినిమాలు చూస్తే మృణాల్ ఎంత హాట్ గురూ అనిపిస్తుంది. చాలావరకు ట్రెడిషనల్ గా కనిపించడానికి ప్రయత్నించే మృణాల్ అప్పుడప్పుడు ఈ హాట్ అవతారాల్లో సెగలు రేపుతూ ఉంటుంది. తాజాగా మృణాల్ అలాంటి ప్రయత్నమే చేసింది. ఫిలిం ఫేర్ అవార్డుల వేడుకలో ఆమె మంటలు పుట్టించింది. ఈ వేడుకకు ఆలియా భట్, జాన్వీ కపూర్ సహా చాలామంది ప్రముఖ హీరోయిన్లు హాజరయ్యారు. తమ అందచందాలతో ఆకట్టుకున్నారు. కానీ మృణాల్ మాత్రం వాళ్ళందర్నీ మించి అందరి దృష్టిని ఒక్కసారిగా తనవైపు లాగేసుకుంది. అందంగా కనిపిస్తూనే క్లీవేజ్ షోతో కెమెరాల దృష్టిని తన వైపు తిప్పుకుంది. దీనికి సంబంధించిన ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలోకి రావడంతో వెంటనే వైరల్ అయిపోయాయి.

# థియేటర్లకు వచ్చి చూడాల్సిన చిత్రమిది



బిగ్ బాస్ ఫేం సోహెల్ టైటిల్ రోల్ లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్ కథ వేరుంటాది బ్యానర్స్ పై ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పాటలు, టీజర్, ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బూట్ కట్ బాలరాజు ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, హీరోలు సందీప్ కిషన్, మంచు మనోజ్, రోషన్ కనకాల, దర్శకులు శ్రీకాంత్ ఓదెల, సాయి రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ వేడుకగా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో సోహెల్ మాట్లాడుతూ.. పాషా గారి లాంటి నిర్మాత దొరకడం నా అదృష్టం. ఆయన మధ్య తరగతి కుటుంబం నుంచే వచ్చారు. సినిమా అంటే ప్యాషన్ తో చాలా హార్డ్ వర్క్ చేసి సినిమాని నిర్మించారు. ఈ సినిమా నిర్మాణం యాభై శాతం పూర్తయిన తర్వాత ఫైనాన్సియల్ గా కొంత ఇబ్బంది ఎదురవ్వడంతో నిర్మాత కాస్త ఒత్తిడికి లోనయ్యారు. ఆయన్ని ఒత్తిడి తీసుకోవద్దని చెప్పాను. మా నాన్న రిటైర్మెంట్ పైసలు, నేను సంపాదించినా పైసలు ఇల్లు కొనుక్కుందామని ఉంచుకున్నవి అన్ని ఈ సినిమాకు పెట్టాను. ఈ సినిమాతో నిర్మాతల కష్టాలు మరింతగా అర్ధమయ్యాయి. నిర్మాత దిల్ రాజు గారికి మా పరిస్థితి చెప్పాం. ఆయన చాలా గొప్ప మనసుతో 'నైజాం నేను చూసుకుంటా, మీరు ఒత్తిడి తీసుకోవద్దు" అని చెప్పారు. ఆయనకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఏలూరు విజయ్ గారు సినిమా నచ్చి తీసుకున్నారు. వారికి ధన్యవాదాలు. బ్రహ్మానందం గారు , సందీప్ కిషన్, మంచు మనోజ్, రోషన్ శ్రీకాంత్ ఓదెల, సాయి రాజేష్ గారు, సుమగారు ఇలా అందరూ ఈ వేడుకకు వచ్చి మమ్మల్ని ప్రోత్సహించారు. వారందరికీ కృతజ్ఞతలు. దర్శకుడు కోనేటి గారు రెండేళ్ళు పాటు ఈ సినిమా కోసం కష్టపడ్డారు. భీమ్స్ అన్న అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సినిమాలో పని చేసిన అందరూ చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమా ఇంత మంచి అవుట్ పుట్ రావడానికి కారణం బెక్కం వేణుగోపాల్ గారు. హీరోయిన్ మేఘలేఖ చక్కగా నటించడమే కాకుండా మా పరిస్థితి అర్ధం చేసుకొని సపోర్ట్ గా నిలిచింది. ఇంద్రజ గారు చాలా సపోర్ట్ చేశారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమాకి వెళ్ళండి. బిగ్ బాస్ లో వునప్పుడు నా ఒరిజినాలిటీ చూసి ప్రేక్షకులు ప్రోత్సహించారు. బూట్ కట్ బాలరాజుని కూడా అలానే థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తారు. చాలా ఫన్ ఎమోషన్ వుంటుంది. ఇందులో చాలా మంచి డ్యాన్స్ కూడా చేశాను. మనం జీవితంలో ఓడిన గెలిచినా ఒక తల్లికి కొడుకు మీద ప్రేమపోదు. అదే ఈ సినిమాలో అద్భుతంగా చూపించాం. ఫిబ్రవరి 2న థియేటర్స్ లో బూట్ కట్ బాలరాజు సినిమా చూడాలని తెలుగు ప్రేక్షలందరికీ శిరస్సు వచ్చి నమస్కరిస్తున్నాను" అన్నారు.

# సమాజానికి ఉపయోగపడే సినిమాలను ప్రజలు ఆదరించాలి



శ్రీనాశ్రీ క్రియే షన్స్ బ్యానర్పై మణిసాయి తేజ- రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్. ముని సహేకర దర్శకత్వం వహించడంతో పాటు కథ, స్క్రీన్ప్లే, డైలాగ్స్, పాటలు కూడా రాశారు. ఎం. నాగ మునెయ్య (మున్నా) నిర్మాత. నందిపాటి శ్రీధర్రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు. ఈ చిత్రం ఆడియో సూపర్హిట్ అయింది. టిసిరీస్ ద్వారా విడుదలైన ఆడియో 10 మిలియన్లకు దగ్గరగా వెళ్లి రికార్డు సృష్టిస్తోంది. ఫిబ్రవరి 2న ఈ చిత్రం వరల్డ్వైడ్గా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్లోని ప్రసాద్ల్యాబ్లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, ఆయన బిజీ షెడ్యూల్ కారణంగా చిత్ర యూనిట్ను తన ఇంటికి పిలిపించుకుని ఈ చిత్ర ట్రైలర్ను ఆవిష్కరించారు. అనంతరం ప్రసాద్ ల్యాబ్లో జరిగిన కార్యక్రమానికి నిర్మాత, నటులు డి.యస్.రావ్, శ్రీకాకుళం షెర్లాక్ హో దర్శకుడు మోహన్ ముఖ్య అతిథిలు గా హాజరయ్యారు. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి వీడియో బైట్ ద్వారా తన సందేశాన్ని ఇచ్చారు. ట్రైలర్ లాంచ్ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ బాధిత ప్రాంతం ఎంతోమంది జీవితాలు ఈ ఫ్లోరైడ్ నీటి వల్ల నాశనం అయ్యాయి. రాబోయె రెండు సంవత్సరాల్లో నల్గొండ జిల్లాను పూర్తిగా ఫ్లోరైడ్ రహిత ప్రాతంగా చేస్తాము.

# ఊరు పేరు భైరవకోన

## ప్రేక్షకులలో హ్యూజ్ బజ్

సందీప్ కిషన్ మాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. రాజేష్ దండా లావిష్ స్కేల్ లో ఈ చిత్రా న్ని నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణ యాన్ని గౌరవిస్తూ, తెలుగు చలనచిత్ర పరిశ్రమ సంక్షే మం కోసం, మేకర్స్ మొదట ప్రకటించిన తేదీని మార్పు చేశారు. ఊరు పేరు భైరవకోన ఇప్పుడు ఫిబ్రవరి 16, 2024న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే విషయాన్ని ప్రకటించడానికి మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సందీప్ కిషన్ మంత్ర దండం పట్టుకుని కనిపించారు. అతని వెనుక హీరోయిన్స్ కనిపించారు. ఈ చిత్రం టీజర్, ట్రైలర్, 2 చార్ట్‌బస‌ర్స్ పాటలు నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మాతో ప్రేక్షకులలో హ్యూజ్ బజ్ను క్రియేట్ చేసింది. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి రాజ్ తోట సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరి స్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్,



ఎ రామాంజనే యులు ఆర్ట్ డైరెక్టర్. భాను భోగవరవు, నందు సవిరిగాన డైలాగ్స్ రాశారు.

# మా గేమ్ ను ప్రేక్షకులు గెలిపిస్తారని కోరుకుంటున్నాం



కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్పై రవి కస్తూరి నిర్మించిన చిత్రం గేమ్ ఆన్. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చేసిన మాసివ్ ప్రమోషన్స్లో మూవీ టీమ్కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం హైదరాబాద్లోని దస్పల్లా హోటల్లో గ్రాండ్గా ప్రీ గేమ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మాత వివేక్ కూచిభొట్ల, నటుడు శివ బాలాజీ హాజరయ్యారు. నిర్మాత వివేక్ కూచిభొట్ల ఈ మూవీ రిలీజ్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. అనంతరం బిగ్ టిక్కెట్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ.. ఈ సినిమా నేను చూశాను. మంచి కాన్సెప్ట్ తో చాలా బాగా తీశారు. ఫస్ట్ టైం డైరెక్టర్ లా ఎక్కడా అనిపించలేదు. ప్యాక్డ్ స్క్రీన్ ప్లే తో రూపొందించారు. హీరో గీతానంద్ పర్ఫామెన్స్ బాగా చేశారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నా అని అన్నారు. మరో గెస్ట్ గా హాజరైన శివ బాలాజీ మాట్లాడుతూ..నేను ఇండస్ట్రీకి రావడానికి మూల కారణం హీరో, డైరెక్టర్ నాన్న కుమార్ గారే కారణం. వీళ్ళిద్దరినీ నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. దయానంద్ ఫస్ట్ టైం డైరెక్షన్ చేసినట్టు అనిపించలేదు. ఎంతో అనుభవం ఉన్నవాడిలా ప్రతి విషయాన్ని డీటెయిల్ గా చూపించాడు. గీతానంద్ పేరు వెనుక కూడా ఒక స్టోరీ ఉంది. గీతా ఆర్ట్స్ సంస్థను చూసి ఆయనకు వాళ్ళ నాన్న ఈ పేరు పెట్టారు. గీత ఆర్ట్స్ ఎంత సక్సెస్ అయిందో గీతానంద్ కూడా సక్సెస్ ఫుల్ హీరోగా కొనసాగుతాడని నమ్మకం ఉంది. నేహా సోలంకి బాగా నటించింది. టెక్నీషియన్స్ పరంగా కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ అందరూ బెస్ట్ ఇచ్చారు. ఫిబ్రవరి 2న రిలీజ్ అవుతున్న ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్ అని చెప్పారు. హీరో గీతానంద్ మాట్లాడుతూ..ఇది చాలా యూనిక్ కాన్సెప్ట్. ఇలాంటి కాన్సెప్ట్ ఇప్పటి వరకు తెలుగు సినిమాల్లో రాలేదు. రియల్ టైంలో సాగే సైకలాజికల్ గేమ్ అందర్నీ ఆకట్టుకుంటుంది. సౌండ్, ట్విస్టులు, విజువల్స్ అన్ని చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి వచ్చిన నేను చాలా కష్టాలు పడ్డాను. బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా కంటెంట్ ఉన్న సినిమాలు తీయాలనుకున్నా. థియేటర్లో సినిమా చూసిన ప్రేక్షకులు ఇతర దమ్మున్న సినిమా అనుకునేలా దీన్ని రూపొందించాం. అలాంటి పవర్ ప్యాక్డ్ మూవీ ఇది. నిర్మాత రవి నాకు క్లోజ్ ఫ్రెండ్. చాలా క్వాలిటీగా ఈ చిత్రాన్ని నిర్మించాడు. తను నిర్మాతగా మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నా. మా తమ్ముడు దయానంద్ ఎక్స్ట్రాడినరీ వర్క్ చేశాడు.

# ఫ్రెండ్స్, ఫ్యామిలీతో చూసి ఎంజాయ్ చేసే మూవీ



యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్. ఈ చిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శక త్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్ష కుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్ ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపింది హీరోయిన్ అపూర్వ రావ్.

మా నేటివ్ ప్లేస్ ఒంగోలు. నాన్న ఉద్యోగ రీత్యా ఫ్యామిలీ గుజరాత్ షిఫ్ట్ అయ్యాం. నాన్న రిలయన్స్ ఆయిల్ ఇండస్ట్రీస్ లో వర్క్ చేసేవారు. నా చైల్డ్ హుడ్ గుజరాత్ లో గడిచింది. అక్కడి నుంచి కొన్నా ళ్లు కువైట్ వెళ్లాం. కువైట్ లో ప్రైమరీ ఎడ్యుకేషన్ కంప్లీట్ చేశాను. ఇండియాకు తిరిగి వచ్చాక గ్రాడ్యుయేషన్ చేసి కొంతకాలం జాబ్స్ చేశాను. జాబ్స్ ఏవీ నాకు సంతృప్తినివ్వలేదు. సినిమాల మీద ఆసక్తి ఉన్నా పేరెంట్స్, ఫ్రెండ్స్ ఎవరూ ఎంకరేజ్ చేసేవారు కాదు. కొన్నాళ్లకు యాక్టింగ్ వైపు రావాలని నిర్ణయించుకుని హైదరాబాద్‌లో దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం స్కూల్ లో జాయిన్ అయి ట్రైనింగ్ తీసుకున్నాను. ఆ టైమ్ లో పరిచయమైన కొందరు అసిస్టెంట్ డైరెక్టర్స్, వారి కామన్ ఫ్రెండ్స్ ద్వారా హ్యాపీ ఎండింగ్ సినిమా ఆడిషన్స్ కు పిలిచారు. తెలుగు బాగా మాట్లాడే అమ్మాయి కావాలి, బాగా పర్ ఫార్మ్ చేయాలి అనేది వాళ్ల రిక్వైర్ మెంట్. నేను తెలుగమ్మాయినే, నేను చేసిన ఆడిషన్ వాళ్లకు నచ్చి ఈ మూవీలో హీరోయిన్‌గా తీసుకున్నారు. దీని కంటే ముందు చాలా సినిమాలకు ఆడిషన్ చేశాను. వాళ్లకు నా పర్ ఫార్మెన్స్ నచ్చినా డిఫరెంట్ రీజన్స్ వల్ల ఆఫర్స్ రాలేదు. హ్యాపీ ఎండింగ్ సినిమాకు యూత్ ఫుల్ మూవీ అనే పేరు వచ్చింది. కానీ సినిమాలో చాలా హ్యూమర్, ఫన్ ఉంటాయి. ప్రతి పది నిమిషాలకు బాగా నవ్వుకుం టారు. మాకు ఆ విషయం తెలుసుకాబట్టి బయట సినిమా మీద ఎలాంటి ఇంప్రెషన్ ఉన్నా... టెన్షన్ పడటం లేదు. సినిమా చూసిన వాళ్లు బాగా ఎంజాయ్ చేస్తారు, ఎంటర్ టైన్ అవుతారు. ఈ మూవీలో హీరోకు ఒక ప్రాబ్లమ్ ఉంటుంది. దాని వల్ల ఆయన చేయాలనుకున్న పనులు చేయలేకపోతాడు.

# దిల్ రాజు చేతులమీదుగా ఎర్ర చీర యాక్షన్ ట్రైలర్ రిలీజ్

శ్రీ పద్మలయ ఎంటర్‌టైన్మెంట్ తో కలిసి శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఎర్ర చీర. ఎంతో కాలంగా ప్రేక్షకులు, అభిమానులు ఎదురుచూస్తున్న ఎర్రచీర యాక్షన్ ట్రైలర్ ను మంగళవారం నాడు దిల్ రాజు గారు ఫిల్మ్



ఛాంబర్ నందు విడుదల చేసి చిత్ర బృందాన్ని అభినందించారు. ఎన్. వి.వి. సుబ్బారెడ్డి నిర్మాణంలో వస్తున్న ఈ సినిమా సుమన్ బాబు దర్శకత్వంతో తెరకెక్కింది. ఇక ఈ సినిమా శివరాత్రి సందర్భంగా మార్చి 8 న విడుదల కాబోతోంది. సినిమాలో ఎంతో అద్భుతమైన 45 ని గ్రాఫిక్స్ హైలైట్ అని సినిమా టీం చెబుతోంది. రాజేంద్ర ప్రసాద్ గారి ముద్దుల మనవరాలు బేబి సాయి తేజస్విని అద్భుతంగా నటించింది, కారుణ్య చౌదరి తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకుందని మేకర్స్ వెల్లడించారు. శ్రీరామ్, కారుణ్య చౌదరి, అయ్యప్ప పి శర్మ, కమల్ కామరాజు సాయి తేజస్విని, రఘుబాబు, ఆలీ, అన్నపూర్ణమ్మ, గీత సింగ్, సత్య కృష్ణ, మహేష్, భద్రం, జీవ తదితర టాలెంటెడ్ ఆర్టిస్టులతో నిర్మించిన ఈ సినిమాకి ఎస్ చిన్న అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించగా, ప్రమోద్ వులిగార్ల తనదైన శైలిలో మ్యూజిక్, ప్రదీప్ - సౌండ్ ఎఫెక్ట్స్ అందించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044